

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శనివారం
30-11-2024
పేజీలు 9


### డిసెంబరు 2 నుంచి 30 వరకు

## కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిరమాసోత్సవాలు

**ఉత్సవ ఏర్పాట్లపై వివరాలు వెల్లడించిన దేవస్థానం ఈవో కె.శోభారాణి -డిసెంబర్ 2న సోమవారం ఉదయం 8.40లకు తొలి పూజా కార్యక్రమం**



విశాఖపట్టణం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

విశాఖలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మార్గశిర మాసోత్సవములు వచ్చే నెల డిసెంబర్ 2 నుండి 30 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నామని దేవస్థానం ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె.శోభారాణి తెలియజేశారు. శుక్రవారం దేవస్థానం సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. నెలరోజులపాటు నిర్వహించే మార్గశిర మార్గశిం˘మాసోత్సవాలను వచ్చే నెల డిసెంబర్ 2న సోమవారం ఉదయం 8.40లకు తొలి పూజా కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు. మార్గశిర మాసోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీకనక మహాలక్ష్మి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. శోభారాణి తెలిపారు. సుమారు లక్ష మందికి పైగా భక్తులు పాల్గొనే ఈ ఉత్సవాల నిర్వహణపై చర్చించేందుకు కలెక్టర్ అధ్వర్యంలోని కమిటీ ఇప్పటికే సమావేశమైందని వివరించారు. ఆమె మాట్లాడుతూ ఉత్సవ ఏర్పాట్లు తెలిపారు. డిసెంబరు 2న ప్రారంభమై 30 వరకు మార్గశిర మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. 5,12,19,26 తేదీల్లో వచ్చేప్రతి గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఇక డిసెంబరు 22న చతుర్వేద సభ, అర్చక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. 23న నాదస్వర కచేరి, 26న సహస్ర ఘటాభిషేకం, మహా అన్నదానం ఉంటాయని తెలిపారు. 28న జగదాంబ సెంటర్‌లోని అంబికా బాగ్ నుంచి ఆలయం వరకు రథయాత్ర మిగతా 2లో

### వాల్తేర్‌లో డొంక కదిలింది...

# తిక్క కుదిరింది...!


2లో

**అడహాక్ ప్రోటోకాల్ ఇన్‌స్పెక్టర్ నియామకంపై తీవ్ర చర్చ -డీఆర్ఎం పేషీలో అనధికార ఉద్యోగులు తొలగింపు -ఎలాంటి ఉత్తర్వులు లేకుండానే విధులు...బదిలీలు -పర్సనల్, ఆడిట్ ఉద్యోగులు ఏం చేస్తున్నట్టు -కలెక్షన్ల కోసమే పేషీలో ఆ ఉద్యోగుల నియామకం -ఇంత కాలం వాళ్లు చేసిన పనేంటో ఆరా తీస్తే గుట్టు రట్టు - 'సూర్య' కథనాలకు స్పందన**

## హోంమంత్రి ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

**ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా: హోంమంత్రి వంగలపూడి అనిత**

నక్కపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్

ప్రజల్నించి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపించడమే ఈ ప్రజా దర్బార్ లక్ష్యం అని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం స్థాయిలో నక్కపల్లి మండల తహాశీల్దర్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జీదారులతో విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు వచ్చిన అర్జీని ఆన్లైన్ చేసే విధంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అనంతరం ఆ సమస్యను నేరుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ తెలుసుకునేటట్లు అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సారధ్యంలో నర్సీపట్నం ఆర్డిఓ వి వి రమణ పర్యవేక్షణలో ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు.



ముందుగా ఒక్కొక్కరు సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల్లో ఉన్న పరిస్థితులను గమనించిన ఆశ్చర్యానికి లోనయ్యారు. ఆ సందర్భంలో సమస్యలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా.. మిగతా 2లో

## ఉత్తరాంధ్ర రహదారులకు మహర్దశ కల్పించాలి

**కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కోరిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు -వివిధ జిల్లా రహదారుల విస్తరణ, జాతీయ రహదారులుగా ఎప్ గ్రేడ్ చేయాలని వినతి**

శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే రహదారులకు మహర్దశ కల్పించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖామంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో కలుసుకొని, వినతిపత్రం అందజేసి, వాటి ప్రధాన్యతపై చర్చించారు. జిల్లా మీదుగా విస్తరించి ఉన్న జాతీయ రహదారి - 16ను నరసన్నపేట - ఇచ్ఛాపురం మధ్య 6 లైన్లకు విస్తరించాల్సిన ప్రాధాన్యతను వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి విశాఖపట్నం మధ్య రహదారికి అనుబంధంగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలన్నారు. దీని కారణంగా విశాఖ ఎయిర్ పోర్టుకు సైతం సులభంగా చేరుకోవచ్చని తెలిపారు. తద్వారా రాష్ట్ర పురోగతిలో భాగమయ్యే అవకాశం కల్పించాలన్నారు.

**మెరుగైన మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం..**

కళింగపట్నం - శ్రీకాకుళం - పార్వతీపురం మధ్య



ఉన్న సీఎస్పీ రోడ్డును జాతీయ రహదారిగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విన్నవించారు. దీని ద్వారా ఒడిశాలోని రాయగడ, ఛత్తీస్ గఢ్ రాజధాని రాయపూర్‌తో అనుసంధానం పెరుగుతుందని పేర్కొన్నారు. అలికాం -బత్తిలి రోడ్డు విస్తరణతో ఒడిశాలోని మిగతా 2లో

### డోలిమోత గిరిజన గ్రామాల

## రహదారులకు ప్రాధాన్యత

**బాలికల వాసవి గృహాన్ని ప్రారంభించిన మంత్రి -గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

పాచిపెంట, నవంబర్ 29, మేజర్‌న్యూస్

డోలి మోతలు గల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. పాచిపెంటలో రూ.1.75 కోట్లతో నిర్మించిన గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల అదనపు వసతి భవనాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోలి మోతలు గల గ్రామాలకు రహదారులు మిగతా 2లో



## ఆదర్శ కాలనీకి మద్యం దుకాణం అవసరమా..!

**ఎక్సైజ్, జీవీఎంసీ అధికారుల తీరుపై నిప్పులు -మద్యం దుకాణం వద్దంటూ కాలనీ వాసుల ధర్నా -మిథిలాపురి కాలనీలో ఆందోళనకు దిగిన ప్రజలు**





విశాఖపట్నం, మార్చి 29, మేజర్‌న్యూస్

గుడి బడి ఉన్న చోట మద్యం షాపులు పెట్టడాన్ని నిరసిస్తు మహిళ సంఘాలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. పోతినమల్లయ్యపాలెం దరి మిథిలాపురి వుడా కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని శుక్రవారం ప్రాంత మహిళలు ఆందోళన చేపట్టారు. ఆదర్శవంతమైన కాలనీగా కీర్తికెక్కి ఐదు సార్లు జీవీఎంసీ చేత అవార్డు పొందిన మిథిలాపురి వుడా కాలనీలో మిగతా 2లో

### బాలికల సంరక్షణకు

## పటిష్టమైన చర్యలు చేపట్టండి

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎం.వేణుగోపాల్ రెడ్డి**



పాడేరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్

బాలికల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎం.వేణు గోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పాడేరు పర్యటనలో భాగంగా స్థానిక బాల సదనాన్ని ఆయన మిగతా 2లో

## మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్ న్యూస్

బడి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమా వేశ మందిరంలో పిఎమ్ పోషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంనకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పిఎమ్ పోషన్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంనకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి కలెక్టర్ అడిగి తెలుసు కుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో క్వాలిటీ, క్వాంటిటీలలో అధికారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదన్నారు. ఎంపీడీవోలు, హెడ్మాస్టర్లు ఇతర అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. బీసీ, ఎస్సీ



హాస్టల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నది లేనిది తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. వంట తయారు చేసే వారితో పాటు, పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు. వైద్యాధికారులు స్కూల్స్ ని తనిఖీ చేసి విద్యార్థులకు అవసరమైన ఐరన్ టాబ్లెట్స్‌తో పాటు అవసరమైన వారికి ఇతర మందులను పంపిణీ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని డిఎం సివిల్ సప్లై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన వెజిటబుల్స్ సేకరించాలని, మెనూ ప్రకారం మాత్రమే భోజనాన్ని తయారుచేసి పిల్లలకు అందించాలని తెలిపారు. స్టోర్ రూమ్‌లలో కుకింగ్ చేసే మిగతా 2లో

### జీవీఎంసీ స్థాయి సంఘంలో

## పలు అభివృద్ధి పనులకు ఆమోదం

**నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి**

విశాఖపట్నం, నవంబరు 29, మేజర్‌న్యూస్

జివిఎంసి పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 117 అంశాలను పొందుపరిచారని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 04 అంశాలు వాయిదా వేయడమైనదని, మిగిలిన 113 అంశాలు ఆమోదం పొందాయన్నారు. రాత్రి నిరాశ్రయ కేంద్రాలైన టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్, భీమ్ నగర్ అంశాలకు సంబంధించి స్థాయి మిగతా 2లో



## బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

**వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, నవంబర్ 29(మేజర్‌న్యూస్): బలహీన వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కొనియాడారు. సమసమాజ స్థాపనకు పాటుపడటంతో పాటు, పేదలకు అన్ని విధాలుగా అండగా నిలిచారని పేర్కొన్నారు. గురువారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నౌరోజీ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజానికి పూలే అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని అతని బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. జీవీఎంసీ ఏడీసీ రమణమూర్తి, బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి, బీసీ సంఘం ప్రతినిధి పితాని ప్రసాద్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

విశాఖపట్టణం, నవంబర్ 29(మేజర్‌న్యూస్): విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో అంటరానితనం, మహిళా హక్కులు , కుల వ్యవస్థల నిర్మూలన వంటి అంశాల పట్ల పోరాడిన సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటమునకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు, ఈ కార్యక్రమంనకు సౌత్ పాయింట్ అఫ్ కాంటాక్ట్ శివప్రసాద్, 32 వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు, 22 వార్డ్ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, 47 వార్డ్ కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి, 27 వార్డ్ కార్పొరేటర్ గోలగాని వీరరావు, జనసేన మహిళా కకోఆర్డినేటర్స్ అమరాపు దుర్గ, లక్ష్మి చౌదరి, అలాగే నియోజకవర్గ ఇంచార్జిలు, నారా నాగేశ్వరావు, కోసూరి శ్రీనివాస్, బయన సునీల్, మర్రివేముల శ్రీనివాస్, సౌత్, నార్త్, ఈస్ట్, వెస్ట్ జనసేన వార్డ్ ప్రసిడెంట్స్, జనసైనికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం



**నెల్లిమర్ల, నవంబరు 29, మేజర్‌న్యూస్:** గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని టిడిపి నాయకులు పతివాడ గోవిందరావు అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం చేపడుతున్న ఇంటింటా కుళాయి పనులను ఆయన పరిశీలించారు. ఇంటింటా కుళాయిలతో గ్రామస్తులకు తాగునీటి ఇక్కట్లు తీరనున్నాయని చెప్పారు. ప్రాధాన్యత ప్రకారం గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామంలో సీసీ రహదారులు, డ్రెయినేజీలు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ ఇంజినీరు అసిస్టెంట్ సుప్రజ, నాయకులు పతివాడ పోతునాయుడు, గరుగుబిల్లి లక్ష్మణరావు, చంటి, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## ఏఎంఏఎల్ సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు



**అనకాపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్:**

స్థానిక ఏ.ఎం.ఏ.ఎల్ కళాశాలలో లైన్స్ క్లబ్ వారి సహకారంతో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1, 2 వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు భారత్ బిజినెస్ నెట్వర్క్, సాఫ్ట్ స్కిల్స్ పై అవగాహన సదస్సును వి.రాధాకృష్ణ నిర్వహించారు. విద్యార్థులందరూ చదువుతోపాటు క్రమశిక్షణ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలతో ఏ విధంగా మసులుకోవాలి, భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి, క్రమశిక్షణగా జీవితాన్ని ఎలా ముందుకు సాగించాలి అనే విషయాలను కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, వైస్ ప్రిన్సిపల్ టీ.నిరంజన్, గవర్నమెంట్ బాడీ మెంబర్ అప్పలరాజు, ఎన్.ఎస్.ఎస్. యూనిట్స్ అధికారులు సూరిబాబు, బి. ఎం.వి.పి.నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ :29వ సీనియర్ ,జూనియర్, సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు విజయనగరం జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపిక అయ్యారు . ఈనెల 30 నుడి డిసెంబర్ 1 వరకు మందడం(అమరావతి) ఈ పోటీలు జరుగుతాయి. విజయనగరం జిల్లా అసోసియేషన్ నుంచి ఈ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలలో13 మంది పాల్గొంటారు . అలాగే ఈ టీమ్ కు కోచ్ గా గణేష్ వ్యవహరిస్తున్నారు, ఈ క్రీడాకారులను ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, సెక్రెటరీ సి .హేచ్ వేణుగోపాల రావు, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్ రాజు, సెపక్ తక్రా సెక్రెటరీ ఎంటి రాజేష్ , టిడిపి నేత సురేంద్ర యాదవ్ అభినందించారు.పతకాలతో జిల్లాకు తిరిగి రావాలని అభిలాషించారు.

# విశాఖ మహానగరంలో మద్యం ఏరులై పారుతుంది






**విశాఖపట్నం, నవంబర్ 29(మేజర్‌న్యూస్):**

గత వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా అడ్డగోలు మధ్య అమ్మకాలకు తలుపులు తెరిసింది ఎక్సైజ్ ఉన్నతాధికారులు మాకెందుకులే అని చేతులు దులిపేస్తున్నారు దీంతో వైన్ షాపులు దక్కించుకున్న యాజమాన్యాలు బరితెగిస్తున్న యి ఎనీ టైం మద్యం అంటూ అడ్డగోలు అమ్మకాలు చేస్తున్నాయి ప్రభుత్వ భూముల్లో ప్లాన్ లేకుండా ఉన్న నిర్మాణాల్లోయదేచ్ఛగా వైన్ షాపులు పెట్టి అమ్మకాలు చేస్తున్నారు విచిత్రమేంటంటే వైన్ షాప్ లైసెన్స్ తో వాకింగ్ స్టోర్ లకు పునాదులు వేస్తున్నారు. దీంతో వైన్ షాపులు దక్కించుకున్న యాజమాన్యాలు అడ్డంగా దోచేస్తున్నారు దీన్ని కంట్రోల్ చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు కాసులకు కక్కుర్తిపడి చోద్యం చూస్తున్నారు. కొసమెరుపు ఏంటంటే ప్రభుత్వానికి ఆదాయం రావాలి కదా అంటూ తప్పించుకునే కబుర్లు చెబుతున్నారు విశాఖ మహానగరంలో దీంతో యదేచ్ఛగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలుగా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిని కంట్రోల్ చేయాల్సిన అధికారులు వాళ్లకు కొమ్ముకాస్తున్న వైన్ షాప్ యాజమాన్యాలు మాత్రం మరింత బరితెగిస్తున్నారు వాళ్లకు నచ్చిన విధంగా షాపులు ఏర్పాటు చేసుకొని నచ్చినట్టుగా అమ్మేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఇటువంటి అక్రమ మద్యం అమ్మకాల పై ఉక్కుపాదం మోపాలని విశాఖ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కొణతాల చొరవతో ఎస్సీ కాలని డ్రైనేజీకు మోక్షం

**కొత్తూరు ఎస్సీ కాలనీలో రూ. ఏడు లక్షలతో సీసీ డ్రెయిన్ నిర్మాణం**



అనకాపల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్: మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ మూడవ వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీ వద్ద సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు భీమరశెట్టి రామకృష్ణ(రామ్కి) చొరవతో కొత్తూరు సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న వరహాల బాబు, ఎంపిటిసి మురుగుతి సంతోషి కుమారి, వార్డు సభ్యులు మోసూరి నరసింగరావు, పందల శ్రీనివాస్, బోడి సాయి కుమార్, ఈఓ సుభాష్, కాలని ప్రజల అభ్యర్థన మేరకు కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నారు. జాతీయ రహదారిని అనుకొని డ్రైనేజీ కాలువ ఉండేదని సదరు కాలువలో పూడికలు పెరిగిపోయి పూర్తిగా కూరుకుపోవడం వలన వర్షపు నీరు, వాడుక నీరు కాలని రోడ్డులపై నిలకడగా ఉండిపోతుందని, ఇక్కడి శ్యామలాంబ అమ్మవారి పండుగ సమయంలో కూడా తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని, ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పంచాయతీ నిధులు ఏడు లక్షల రూపాయలతో సీసీ డ్రెయిన్ నిర్మాణం చేస్తున్నామని గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న వరహాలబాబు తెలిపారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఈ ఏడాది సెప్టెంబరులో కొబ్బరికాయ భూమి పూజ చేసారని, మేడిశెట్టి సత్తిబాబు, మేడిశెట్టి నూకరాజు, కోన శ్రీను, పందల సత్య గోవింద్, జ్యోతుల గణేష్ తదితర కొత్తూరు కూటమి నాయకుల పర్యవేక్షణలో శరవేగంగా నిర్మాణ పనులు చేపడుతున్నామని, అతి త్వరలో ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తెలియజేసారు.

## సహకరిస్తే ...సరే...!

**పట్టణ సిఐ మురళీధర్**

పార్వతీపురం రూరల్ నవంబర్ 29 (మేజర్ న్యూస్): వర్తకులు వారి వారి వ్యాపారాలను సజావుగా చేసుకుని పోలీస్ శాఖ వారికి సహకరించి ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండాలని ప్రధానంగా వాహనదారులు ఇబ్బందులకు గురి కాకూడదని పట్టణ సీఐ మురళీధర్ అన్నారు. జిల్లా కేంద్రానికి నిత్యం వాహనాల రాకపోకల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో



ప్రధాన రహదారి ఎక్కడికక్కడ వ్యాపారస్తులు ఆక్రమణలకు గురైంది. ప్రతి ఒక్కరూ వారి వారి దుకాణాలను విడిచి రోడ్లపైనే వ్యాపారాలు చేస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో సమస్యను పరిష్కరించేందుకు సీఐ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గడిచిన మూడు రోజుల నుంచి పట్టణంలో గల ప్రధాన రహదారి పాత బస్టాండ్ నుంచి బెలగాం శివారుతో పాటు రాయగడ రోడ్డు ,మున్సిపల్ కాంప్లెక్స్ రోడ్డు పై ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాపారాలు చేసుకునే వర్తకులు రహదారును ఆక్రమించుకొని వ్యాపారు చేయడం సరైన పద్ధతి కాదని ఇప్పటికే వ్యాపారస్తులకు పోలీస్ శాఖ సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. చెప్పిన మాట వినకుండా నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల పైన వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు .శనివారం కాలినడకన ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతంలో పర్యటించి ఆయా సమీప వర్తకులకు సిఐ మురళీధర్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ తో పాటు సిబ్బందిను వెంటేసుకొని వర్తకులతో మాట్లాడి పరిస్థితిను వివరించారు. రోడ్లపైకి రాకుండా ఫుట్ పార్ట్ లోనే ఉండాలని, హద్దు దాటి రోడ్లపై ఎవరైనా వస్తే దాని మూలంగా ట్రాఫిక్ అంతరాయం కలిగితే తీవ్రంగా పరిణామాలు ఉంటాయన్నారు. సీఐ తీసుకున్నా ఏ నిర్ణయంతో ఒకవైపు వాహనదారులతో పాటు పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తుంటే వర్తక సంఘ నాయకులు, చిల్లర వర్తకులు మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు.

## పింఛన్‌లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**ఎంపీడీవో పైడితల్లి వెల్లడి**

**డిసెంబర్ 1 సెలవు కావడంతో ముందుగానే పంపిణీ**



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్:

ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు డిసెంబర్ నెలకు సంబంధించి శనివారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తెలి పారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. డిసెంబరు ఒకటవ తేదీ సెలవుదినం కావడంతో శనివారం పింఛన్లు పంపిణీ చేయాలని ఉన్నతా ధికారులు ఆదేశించిన నేపథ్యం లో పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. ఫించన్ లు పంపిణీకి సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు సలహాలు అందజేయడం జరిగింద న్నారు. శనివారం సాయంత్రంలోగా పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొ న్నారు. పంపిణీ చేయగా ఇంకా ఎవరైనా పింఛన్లు తీసుకోని యెడల ఆవివరాలను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంకు తెలియ జేయాల్సి వుందని తెలిపారు.

## సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



మక్కువ , నవంబర్ 29 , మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన మక్కువలో నిర్వహిస్తున్న ఎంపీడీవో , డిడి స్వరూపరాణి శుక్రవారం నాడు పరిశీలించారు. గ్రామంలో హౌస్ ఓల్డ్ సర్వే జరుగుతున్న తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి కె.సురేష్,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే ను పరిశీలించిన ప్రత్యేక అధికారి



సీతానగరం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

మండలం లోని దయానిధి పురం. గాదిలవలస గ్రామాల్లో ఇం టింటి సర్వే ను మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి జియా ట్యాగింగ్,తో పాటు వ్యక్తి యొక్క సమాచారాన్ని పొందుపరచాలని. సచివాలయ సిబ్బంది వేగవంతంగా పూర్తి చేయా లని సిబ్బందికి సూచిం చారు. ఆనంతరం అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలును, పాఠశాల ను, సందర్శిం చారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలు ను పర్యవేక్షించారు, అలాగే జోగింపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల ను సందర్శించారు.ఆయనతో పాటు ఎంపీడీవో త్రివిక్రమారావు, సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అప్రమత్తంతో ఉండాలి...

**ఏఎస్ఐ లంక శీను**



సీతానగరం నవంబర్ 29 మేజర్ న్యూస్

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంతో ఉండాలని సీతానగరం ఎ యస్ ఐ లంక శ్రీను అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని చిన భోగిల. తామరఖండి గ్రామాలలో అలాగే అంటి పేటలో సంకల్పన లో భాగంగా ఎస్ ఐ ఎన్ రాజేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడుతూ మీకు తెలియని వ్యక్తుల నుంచి లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దని, జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ ఆన్లైన్ మోసాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి కానిస్టేబుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగతా కుటుంబ సభ్యులను కలిసిన ముద్రగడ పద్మనాభం



**పాయకరావుపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం శుక్రవారం జగతా కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను తో ముద్రగడ కాసేపు ముచ్చటించారు.జగతా కుటుంబ సభ్యులందరినీ ఆప్యాయంగా పలకరించారు.

## విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన

అరకులోయ, నవంబర్ 29, మేజర్‌న్యూస్

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన కల్పించారు.కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు రోజురోజు కు పెరుగుతున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు పేర్కొన్నారు.సోషల్ మీడియా వాడకం పెరిగే కొద్దీ సైబర్ బుల్లింగ్ కూడా పెరుగుతోందని అని చెప్పారు.ముఖ్యఅతిథి, ప్రముఖ న్యాయవాది రత్నరాజు మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఘోరాలు,నష్టాలపై క్షుణంగా వివరించారు.సైబర్ నేరం అనేది కంప్యూటర్ ఆధారిత నేరమని ఆయన తెలిపారు. కళాశాల అధ్యాపకులు శశి కుమార్, ధర్మారావు, మురళీకృష్ణ, బలరాం, స్వర్ణలత, సుభన్ తదితరులు పాల్గొన్నారు.




## పెయింటర్స్‌కు గుర్తింపు కార్డులు పంపిణీ

అరకులోయ, నవంబర్ 29, మేజర్‌న్యూస్

స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో మండల పెయింటర్స్ కు గుర్తింపు కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు.స్థానిక తేజవలి పెయింటర్స్ అసోసియేషన్ ,సిఐటియు ఆధ్వర్యంలో గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల తేజవలి పెయింటర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యులైన 200 మంది పెయింటర్స్ చోడవరం కార్మికశాఖ సహాయ అధికారి పి.సూర్యనారాయణ చేతుల మీదుగా గుర్తింపు కార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం భవన కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ద్వారా వినూత్న పథకాలు అమలు చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చోడవరం కార్మికశాఖ సహాయ అధికారి పి. సూర్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సైతం పెయింటర్స్ మాదిరిగానే గుర్తింపు కార్డులు పొందాలన్నారు. తేజవలి పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు కొండబాబు,గోపి,వీర్రాజు, దాసు,పాడేరు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు రామారావు,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**ఎంపీడీవో పి తివిక్రమారావు**

సీతానగరం, నవంబర్ 29, మేజర్‌న్యూస్



ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు డిసెంబర్ నెలకు సంబంధించి శనివారం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో పి తివిక్రమారావు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. డిసెంబరు ఒకటవ తేదీ సెలవుదినం కావడంతో శనివారం పింఛన్లు పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించిన నేపథ్యం లో పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఫించన్ లు పంపిణీకి సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు సచివాలయం సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేయడం జరిగింద న్నారు. శనివారం సాయంత్రంలోగా పింఛన్లు పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొ న్నారు. పంపిణీ చేయగా ఎవరైనా పింఛన్లు తీసుకోని అనివార్య కారణాల వల్ల తీసుకోలేక పోతే మరుసటి రోజు తీసుకోవచ్చని ఆయన తెలిపారు.

# గ్రామాల్లో తాండవిస్తున్న అపరిశుభ్రత

## పిఓపిఆర్డి లేక పర్యవేక్షణ కరువు.. నిధులు ఉన్న జరగని పారిశుధ్య పనులు



పార్వతిపురం రూరల్ నవంబర్ 29 (మేజర్ న్యూస్): మండలంలో గల అన్ని పంచాయతీల్లో అపరిశుభ్రత తాండవిస్తుంది. ఎక్కడ చూసినా కాలువల్లో పూడికలతో నిండిపోయి దుర్వాసన వెజ్జలుతుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసినప్పటికీ గ్రామ స్థాయిలో మాత్రం పారిశుధ్య పనులు జరగడం లేదు. పంచాయతీలను పర్యవేక్షించాల్సిన రెగ్యులర్ పిఓపిఆర్డి లేక గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని పలువురు ఆరోపిస్తున్నారు. వీధుల్లో పూడికలు నిండిపోయి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని అలాగే కుక్కలు విచ్చలవిడిగా తిరిగి ఎక్కడపడితే అక్కడ దాడులు జరుగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యంగా పిఓపిఆర్డి లేకపోవడంతో గ్రామాల్లో పరిస్థితి రోజురోజుకీ దయనీయంగా మారుతుంది జిల్లా కేంద్రమైనప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఉన్నప్పటికీ మండలానికి రెగ్యులర్ పిఓపిఆర్డి లేకపోవడం విచారికరం. ఇటీవల బదిలీల్లో భాగంగా రాధాకృష్ణ ఈ మండలానికి బదిలీ అయినప్పటికీ , ప్రస్తుతం ఆయన విధులు నిర్వహిస్తున్న కొమరడ మండలం ఎంపీడీవో ఆయన్ను రిలీవ్ చేయలేదు. దీంతో ఆయన పరిస్థితి అడకతిరిలో పోక చెక్కల మారింది. ప్రస్తుతం ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న మండల ఏవో రమణమూర్తి ఇటు కార్యాలయ విధులు నిర్వహిస్తూ అటు పి ఓ పి ఆర్ డి గా అదనపు బాధ్యతలుగా నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి పై ఆయన పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. దీంతో పంచాయతీ స్థాయి కార్యదర్శులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పారిశుధ్య పనులను మరిచి 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగానికి దృశ్య సారిస్తున్నారు. ఏదేమైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ ఈవోపీఆర్డిను నియమించకపోతే గ్రామాల్లో పరిస్థితి మరి దారుణంగా మారే అవకాశం లేకపోలేదు.

# చంద్రబాబూ.. బుకాయింపులు మానండి

## ఆదానీ కుంభకోణంపై ప్రజలకు సమాధానం చెప్పాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్



విజయనగరం బ్యూరో నవంబర్ 29 (మేజర్ న్యూస్): కోట్ల రూపాయల ఆదానీ కుంభకోణం జరిగిందని ప్రజలందరూ చర్చించుకుంటున్నా, తమకేమీ తెలియదన్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవహరిస్తున్నారని, తీరా సమాచారం సేకరిస్తున్నామంటూ బుకాయింపులు చేస్తున్నారని సిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. శుక్రవారం విజయనగరంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అదానీ కుంభకోణం న్యూయార్క్ లో బైటవడిందని, ఈ కేసుకు సంభందించిన మూలాలు అన్నీ ఆంధ్ర ప్రదేశ్‌వైపే వేలెత్తి చూపిస్తున్నా, ఇప్పటి వరకు ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణమన్నారు. అకుంభకోణం విషయంలో చంద్రబాబు వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. 2021లో సెకీ ఇవ్వండం వలన రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం వదుతుందని ఆనాడే సిపిఐ పార్టీ నుంచి మే హెచ్చరించామని కానీ నాటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. చివరకు తాను హైకోర్టులో రిట్ (నెం.237) వేయడం జరిగిందన్నారు. అలాగే వస్తుతం ఆర్థికమంత్రిగా ఉన్న వయ్యావుల కేశవ్ కూడా కోర్టులో పిల్ దాఖలు చేసారన్నారు. తాను కోర్టులో కేసు వేయడంతో అజీజ్ వవార్ కంపెనీ విద్యుత్ సరఫరాలో వెనక్కి తగ్గిందన్నారు. కానీ అదానీ మాత్రం దాదాపు 7 వేల మెగా వాట్లు విద్యుత్ సరపరా చేసి రాష్ట్ర ప్రజలపై ఒక లక్షా వదివేల కోట్లు భారాన్ని వేయడం జరిగిందన్నారు. ఈవ్యవహారంలో 1750 కోట్లు రూపాయాలు నాటి ప్రభుత్వంలోని వారికి ఇచ్చారని ఖచ్చితంగా ఆదారాలు లభించినా ముఖ్యమంత్రి ఆలోచన చేయడం ప్రజలను అనుమానాలకు గురిచేస్తోందన్నారు. కార్పోరేట్ శక్తుల ఆదేశాలతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం, కేంద్రం తొత్తులుగా ఉన్న కూటమి ప్రభుత్వాలు అదానీ విషయంలో కావాలనే తాత్సార్యం చేస్తున్నాయని ఆరోపించారు. మరోవైవు సెకీ కి సంభందించిన కేసులో తనపేరు లేదని, తనకు సత్కారం చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చెబుతుండడం చూస్తే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. ఇంతలా రాజ కీయాలుదిగజారాయన్నారు. చంద్రబాబుకు ఆధారాలు లేకపోతే మేం అందజేస్తామని, త్వరలోనే నేరుగా కలుస్తామని చెప్పారు. అదానీ చేతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నందున తనను ఏమీ చేయలేదనే ధీమాతో జగన్మోహనరెడ్డి ఉన్నారని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అదానీతో ఒప్పందాలను రద్దు చేయాలని, కృష్ణపట్నం, గంగవరం పోర్టులను అదానీ నుంచి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. కామేశ్వరరావు, జిల్లా సిపిఐ కార్యదర్శి ఒమ్మిరమణ, సహాయ కార్యదర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# పేటీఎం ద్వారా చెల్లింపులు చేయవచ్చు: ఏపిఎం



పార్వతిపురం రూరల్ నవంబర్ 29 (మేజర్ న్యూస్)

మహిళా సంఘాలు బ్యాంకులోని తీసుకున్న రుణాలతో పాటు, నెలవారి చెల్లించాల్సిన పొదుపు డబ్బులను ఇకపై సులభతరంగా పేటీఎం ద్వారా గ్రామస్థాయిలో గల వివో ఏ ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చని ఏపిఎం బలగా సన్నీబాబు తెలిపారు. ఎందుకు సంబంధించి పేటీఎం యంత్రాలు స్త్రీ నిధి నుంచి స్థానిక వెలుగు కార్యాలయానికి చేరాయి. వీటిని శుక్రవారం ఏపిఎం సన్నీ బాబు పూర్తిస్థాయిలో పరిశీలించి పని తీరును చూశారు. మండల పరిధిలో గల వివో ఎ ల్లో నెలవారి చెల్లింపులకు ఇబ్బంది పడుతున్న సంఘాలకు తొలి విడత ప్రాధాన్యత ఇస్తామని అలాగే పనుల్లో పురోగతి చూపించిన వివోలకు పేటీఎం యంత్రాలు అందజేస్తామని అన్నారు. వీటి ద్వారా సులభతరంగా బ్యాంకులకు చెల్లించాల్సిన నెల వారి నగదు తో పాటు పొదుపు సొమ్మును కూడా ఫోన్ పే చేసి చెల్లించి వెంటనే రసీదు కూడా తీసుకోవచ్చని అన్నారు. ఈ విధానం ద్వారా సమయం వృధా కాకుండా ఉంటుందని, అలాగే పొదుపు చెల్లించవలసిన ఆయా మహిళ సంఘాలకు తక్షణమే రసీదు అందడం ద్వారా నగదు ఎక్కడ అవినీతి అక్రమాలు జరిగే ఆస్కారం ఉండదని తెలిపారు. విధానం ప్రయోగాత్మకంగా విజయం సాధిస్తే రానున్న రోజుల్లో ప్రతి ఒక్క వివోకి పేటియం యంత్రాలు మంజూరు చేస్తామన్నారు.

# నాయకులకు కోపం వస్తే ఉద్యోగం గోవిందా?

## ఉద్యోగ భద్రత లేని వెలుగు సహాయకులు

రావికమతం నవంబర్ 29 మేజర్ న్యూస్

వెలుగు ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రామ ఐక్య సంఘాల సహాయకులు (వి ఓ ఏ ) లు రాజకీయ నాయకుల దయాదాక్షిణ్యలపై కొనసాగుతున్నారు. ఏళ్ల తరబడి నామమాత్రపు వేతనాలకు పని చేస్తున్నప్పటికీ కనీస ఉద్యోగ భద్రత నేటికీ లేదు. డ్వాక్రా సభ్యులకు బ్యాంకు నుంచి , స్త్రీ నిధి నుంచి రుణాలు మంజూరు, ఈ రుణాలను తిరిగి వసూలు చేయడంలో గ్రామైక్య సంఘాల సహాయకులు దే కీలక పాత్ర. దీనితోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వడ్డీ రాయితీ, రుణమాఫీ, కోసం అవసరమైన నివేదికలు తయారు చేయడం వీరి బాధ్యత. అలాగే డ్వాక్రా సభ్యుల ఆదాయ వనరుల గణన , కుటీర పరిశ్రమల స్థాపనకు అవసరమైన శిక్షణకు సిఫార్సు తదితర సేవలు ను అందిస్తూ గ్రామ సంఘ ల కు జమ ఖర్చులు, తదితర రికార్డులు తయారు చేయడం కూడా విఓఏ లు కీలక పాత్ర వహిస్తున్నారు. దీనికోసం వీరికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతినెలా ఎనిమిది వేల రూపాయలు గౌరవ వేతనం విడుదల చేస్తుంది. ఈ మొత్తాన్ని నేరుగా ఇవ్వకుండా గ్రామ సంఘాలకు బదిలీ చేస్తుంది. గ్రామ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఈ వేతనాన్ని విఓ ఏ లకు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా గ్రామ సంఘాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకులు అనుకూలంగా వ్యవహరించక పోయినా గ్రామ సహాయకులు రాజకీయ పార్టీకి చెందిన కుటుంబ సభ్యులు అయిన యెడల ప్రత్యర్థి పార్టీ కి చెందిన నాయకులు వెలుగు అధికారుల పైన, ఒత్తిడి తెచ్చి సంబంధిత గ్రామ సహాయకులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. వెలుగు అధికారులు స్పందించని యెడల ఈ డిమాండును శాసన సభ్యుని దృష్టికి తీసుకెళ్తున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితిలో సంబంధిత ఉద్యోగిని తొలగించక తప్పలేదు. . రాజకీయ నాయకుల జోక్యం నుంచి తమను తప్పించాలని గ్రామఐక్య సంఘ సహాయకులు కొన్ని సంవత్సరాలుగా నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ వారి రోదన అరణ్య రోధనగానే మిగిలిపోయింది.

# డిసెంబరు 2 న విశాఖ డైరీ ముట్టడి జయప్రదం చేయండి

## రైతుల నుండి సేకరించిన పాల ధరను పెంచాలి



వి మాడుగుల నవంబర్ 29 మేజర్ న్యూస్

విశాఖ డైరీ పాల రైతులతో శుక్రవారం పాల కేంద్రాల వద్ద కరపత్రాలు పంచుతూ పాలు కెణలతో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఇరట.నరసింహామూర్తి రైతులు తో మాట్లాడుతూ విశాఖ విజయ డైరీ అర్ధాంతరంగా ఆవుపాలకు మూడు రూపాయలు రేటు తగ్గించిందని దీనిని పెంచాలని గత నెల 29వ తేదీని డైరీ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా జరిపామని మరియు నాలుగు జిల్లాల్లో గల ఎమ్మెల్యేలకు, మంత్రులకు, జిల్లా కలెక్టర్లకు దరఖాస్తులు ఇచ్చామని ఈ నేపథ్యంలో అసెంబ్లీలో పెద్ద చర్చ జరిగిందని ,హౌస్ కమిటీ వేయడానికి ఎమ్మెల్యేల తీర్మానం చేశారని అయినా డైరీ యాజమాన్యం తగ్గించిన పాల ధర ను పెంచలేదని దీనికి నిరసనగా డిసెంబర్ 2 న గాజువాక వద్ద విశాఖ డైరీ ముట్టడి చేయడానికి రైతులు కదలాలని, పాలు ధర పెంచుకోవడమే కాకుండా బోనస్ సాధించాలని , మినప,మొక్కజొన్న పొట్టు, నూకలు ,చిట్టూ, దాన ధరలు పెరుగుతూన్నాయి రైతుల నుండి సేకరించిన పాలధర తగ్గించి డైరీలు అమ్మే పాల ఉత్పత్తులు ధరలు పెంచుతున్నారు ఇది అత్యంత దుర్మార్గం తగ్గించిన పాలధర వెంటనే పెంచాలని జరిగే ఆందోళనలో పాల రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోకల.అప్పారావు. పూట్టా.వెంకటరమణ. పులిగ.సంజీవి. యడ్ల.అప్పారావు. వేపాడ.జగ్గారావు తదితరులు పాల్గొన్నా..

# ఉక్కు శివాలయంలో వైభవంగా లక్ష భీల్వార్చన



గాజువాక, నవంబర్ 29 మేజర్ న్యూస్: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో గల అతి పురాతన శ్రీ పర్వతవర్ధిని సమేత రామ లింగేశ్వర ఆలయం లో మాస శివరాత్రి సందర్భంగా రుత్వికుల ఆధ్వర్యంలో వైభవంగా లక్ష మారేడు దళలతో మహాశివునికి అభిషేకలు, పూజ కార్యక్రమలు నిర్వహించారు. వేకువజాము నుంచి స్వామి వారికి పంచామృత అభిషేకలుతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో హెూమం, శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు భద్రునాయక్, యేల్లేటి శ్రీనివాసరావు, బోర శశిబుషన్ రావు, నాగభూషణం, చీకటి శ్రీనివాస్, శ్రీరామమూర్తి, ఎస్ జి కె వర్మ, గణేష్ లతో పాటు ఆలయ పూజర్లు సుధాకర్ శర్మ, నాగేశ్వర శర్మ, మహాదేవ్ తదితరులు ఈ పూజ కార్యక్రమల్లో పాల్గొన్నారు.

# నేడు మండల బడ్జెట్ సమావేశం

## ఎంపీడీవో రూపేష్

పార్వతిపురం రూరల్ నవంబర్ 29 (మేజర్ న్యూస్): మండల పరిషత్ కి సంబంధించి 2024 -25 ఏడాదిగాను సవరించిన బడ్జెట్ సమావేశం తో పాటు రానున్న 2026 వ సంవత్సరానికి అంచనా బడ్జెట్ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన శనివారం జరగనున్నదని ఎంపీడీవో రూపేష్ తెలిపారు. ఇప్పటివరకు మండల పరిషత్ పరంగా జరిగిన అభివృద్ధి ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులు ఆయా నిధులతో చేసిన పనులు తదితర విషయంపై సమీక్ష జరగనుందని ,అలాగే మిగిలి ఉన్న పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులపై ప్రభుత్వానికి నివేదిక చేసేందుకు అంచనా బడ్జెట్ కూడా సిద్ధం చేయనున్నట్లు ఆయన చెప్పారు.

# సి ఏస్ ఆర్ నిధులతో దుత్తూరులో మెడికల్ క్యాంపు




అచ్యుతాపురం.నవంబర్29 మేజర్ న్యూస్..ఇమెరీస్ పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులతో దుప్పుతురు గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన మెడికల్ క్యాంపులో సుమారు 200 మంది ఆరోగ్య తనిఖీలు చేయించుకున్నట్లు పరిశ్రమ మేనేజర్ గోపాల రఘు కుమార్ నాలం తెలిపారు. వీరందరికీ ఉచితంగా వైద్య చికిత్సలు చేస్తూ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పుతురు సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు, ఉప సర్పంచ్ దేశం శెట్టి ఈశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ శెట్టి నాగేశ్వరరావు, ప్రగడ రాజు, ఇమెరీస్ పరిశ్రమ హెచ్ ఆర్ మేనేజర్ త్రినాధరావు ఉలింగల, సీనియర్ మేనేజర్ ప్రొడక్షన్ రమేష్ బత్తుల, సీనియర్ మేనేజర్ మెయింటెనెన్స్ డిపార్ట్మెంట్ రంగనాథ్ పెంచలపాడు, హెచ్ఆర్ ఎడ్మిన్ మృణీల దీప్తి మహంతి, కస్టమర్ ఎగ్జిక్యూటివ్ మగుం వెంకట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో దుంబ్రిగుడ పీహెచ్ సికు గుర్తింపు




దుంబ్రిగుడ, నవంబర్ 29 మేజర్ న్యూస్

జాతీయ నాణ్యత అంచనా ప్రమాణాలు పాటించి వైద్య సేవలు అందించడంలో స్థానిక దుంబ్రిగుడ పీహెచ్ సి కు జాతీయస్థాయిలో 94.5 శాతం గుర్తింపు వచ్చిందని స్థానిక పిహెచ్ వైద్యాధికారి పి రాంబాబు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల స్థానిక పి హెచ్ సి లో ఎన్ క్యూ ఏ ఎస్ వైద్య బృందం సందర్శించి , అక్కడ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న వైద్య సేవల తోపాటు సిబ్బంది విధి నిర్వహణ పరిస్థితి, పీహెచ్ సి పరిసరాల పరిశుభ్రతపై తనిఖీ చేశారన్నారు. దీంట్లో భాగంగా స్థానిక పిహెచ్ సి కు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు పంపిణీ ప్రారంభించిన మంత్రి అనితమ్మ

నక్కపల్లి, నవంబర్ 29 మేజర్ న్యూస్

పాయకరావుపేట నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాల వాహనాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలో జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు డ్రిప్ పరికరాల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోదపాటి శివ దత్తు నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, కురం దాసు నూకరాజు ,అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, జనసేన నాయకులు గడ్డం బుజ్జి తదితరులు ఉన్నారు.



# 21వ పశు గణన కార్యక్రమం ఆకస్మిక తనిఖీ

వి మాడుగులనవంబర్ 29 (మేజర్ న్యూస్): మండలం లోని కె.జె. పురం గ్రామలో జరుగుతున్న 21వ పశు గణన కార్యక్రమాన్ని ఈరోజు పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డా. సి.హెచ్.నరసింహులు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో భాగంగా తే. 28-02 -2025 ది వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ పశు గణన జరుగుతుందని కావున ప్రజలు అందరూ తమ యొక్క పశు సంపద వివరాలు పశు సంవర్ధక శాఖ సిబ్బందికి అందించి సహకరించాలని సూచించారు. ఇప్పటి వరకు మండలం లో ఉన్న 11 మంది ఎన్యుమరేటర్లు 4905 ఇళ్లను సర్వే చేశారన్నారు. ఈ పశు గణన పై ఆధారపడి రానున్న రోజులలో ఉచిత టీకాలు, మందులు, పశు సంవర్ధక శాఖ పథకాలు ప్రజల కు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సంపూర్ణ మిశ్రమ దాణా, గడ్డి కత్తిరించే యంత్రాలు, ద్వారా గడ్డి పెంపకం పథకాలు గురించి రైతులకు వివరించాలని సూచించారు.



# తోటపల్లిలో పోలిపాడ్యమికి ఏర్పాట్లు

## దేవస్థానం ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి

## నాగవలి నది పరివాహక ప్రాంతంలో ఏర్పాట్లు

## ఆలయనుంచి నాగవలినది వరకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ

గరుగుబిల్లి ,నవంబర్ 29, మేజర్న్యూస్



ఉత్తరాంధ్రలో చిన తిరు పతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ రెండవ తేదీన నిర్వహించనున్న పోలిపాడ్యమి కార్య క్రమను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు శ్రీకోదండరామస్వామి ఆలయాల కార్యనిర్వహణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం ముగిసిన అనంతరం పవిత్ర నాగావళి నది ఒడ్డున పోలి పాడ్యమి కార్యక్రమను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమేరకు పోలిపాడ్యమి సందర్భ గా నాగావలి నది ఒడ్డున యంత్రా లతో చదును చేయించడం జరుగు తోందని తెలిపారు. డిసెంబర్ ఒకట వ తేదీ అర్ధరాత్రి నుంచి తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంకు భక్తులు రానున్న నేపథ్యంలో ఇందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఈవో సూర్య నారాయణ వెల్లడించారు. తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి నాగవలి నది ఒడ్డు వరకు ప్రత్యేక విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. పవిత్ర నాగావళి నదిలో భక్తులు అరటి తెప్పలపై దీప%శీ%లు వదులు కునేందుకు వీలుగా నది పరివాహక ప్రాంత పరిసరాలను శుభ్రం చేయిం చడం జరుగుతుందని తెలిపారు.

# ముగిసిన ఆంధ్రా యూనివర్శిటి హాకీ జట్లు ఎంపిక



నక్కపల్లి, నవంబర్ 29 మేజర్న్యూస్

నక్కపల్లి మండల కేంద్రం హాకీ క్రీడా మైదానంలో శుక్రవారం ఆంధ్రా యూనివర్శిటి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పురుషుల హాకీ టీం ఎంపికలు ఘనంగా ముగిసాయి. స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా శివయ్య,ఫిజికల్ డైరెక్టర్ కే. దుర్గా రావు ఆధ్వర్యంలో బియస్ హాకీ క్లబ్ పర్యవేక్షణ లో జరిగిన ఈ పోటీలకు రిటైర్డ్ డి.యస్.డి.వో నగిరెడ్డి సూర్య రావు,ఆంధ్రా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా:ఎన్. విజయ మోహన్. ఆంధ్రా యూనివర్సిటీ ప్రధాన కార్యాలయం ఫిజికల్ ఏడ్యూకేషన్ అధికారి డా :ఎ. పల్లవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సెలక్షన్స్ లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు డిశంబర్ 3నుండి 8వ తేదీ వరకు చెన్నయ్ ఎం. ఆర్.కే స్టేడియం లో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ మెన్ టోర్నమెంట్ లో పాల్గొంటారని అన్నారు. చెన్నయ్ జట్టుకు ఎంపిక అయిన క్రీడాకారులు ను బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు. అధ్యక్షులు చిన్న అప్పారావు.సెలక్షన్స్ కమిటీ సభ్యులు లక్ష్మణ్ రెడ్డి, వెంకటేష్,కోచ్ రాంబాబు,కార్యదర్శి తాతాజీ. సీనియర్ జాతీయ క్రీడాకారుడు గాజులు రామచంద్ర రావు. కొల్నాటి నానాజీ.ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. నాగేశ్వరావు. శ్రీను.తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రికార్డులు పూర్తి చేయాలి: సిడిపిఓ నాగమణి

దత్తిరాజేరు, నవంబర్ 29 (మేజర్ న్యూస్):



సెక్టార్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు అందరూ సకాలంలో గర్భిణీ బాలింతల ఆన్లైన్ నమోదు తో పాటు సకాలంలో రికార్డులు పూర్తి చేయాలని సిడిపిఓ నాగమణి అన్నారు. మండలంలో పెదమానాపురం అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్టార్ మీటింగ్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నెల చివరలో గర్భిణీ బాలింతలను ఆన్లైన్లో నమోదు చేసి నెల మొదటి వారంలో గర్భిణీ బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్నారుల ఎత్తుకు తగ్గ బరువులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అన్నసమారాధన

**అధిక సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు**

**శ్యాసుందరరావు ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం**

**ఆలయ ధర్మకర్తలు గణపతిరావు ఆధ్వర్యంలో కార్యక్రమం**





గరుగుబిల్లి ,నవంబర్ 29, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని గొట్టి వలస గ్రామంలోని శ్రీగోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం భారీ ఎత్తున అన్నసమా రాధన కార్యక్రమం జరిగింది. అదే విధంగా కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్న సమా రాధన కార్యక్రమంలో భాగంగా శ భాన శ్యాసుం దర్రావు తోపాటు, గరుగుబిల్లి గ్రామానికి చెందిన చందక సింహాచలలు భగవద్గీత పారా యణం చేశారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాం గణంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో గొట్టివలస గ్రామతో పాటు ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద మును స్వీకరించారు. ఈకార్యక్రమం లో పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొమ్మనాపల్లి గౌరీశ్వరరావు, గరుగు బిల్లి శ్రీఉమారామలింగేశ్వర విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు కిర్లంపల్లి తిరుపతిరావు, చింతాడ తవిటా చారి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీగోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధర్మ కర్తలు అజ్జరాపు గణపతిరావు, అజ్జరాపు కాశీవిశ్వేశ్వరరావు, తది తరుల ఆధ్వర్యంలో అన్నసమా రాధన కార్యక్రమను నిర్వహించారు.

# సంక్రాంతి నాటికి రోడ్లన్నీ పూర్తి చేస్తాం

**- హెూం మంత్రి వంగలపూడి అనిత నర్సీపట్నం-రేవుపోలవరం- దార్లపూడి రహదారి పనులకు శంకుస్థాపన..!**

నక్కపల్లి(మేజర్ న్యూస్)పాయకరావుపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాలను కలుపుకొని మరమ్మత్తుల గురైనవి రహదారులు లేని వాటికి పక్కా రహదారి మార్గాలు కల్పిస్తూ పనులు పూర్తి సంక్రాంతి నాటికి చేస్తామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. నర్సీపట్నం నుంచి రేవు పోలవరం వరకు మార్గమధ్యంలో ఉన్న దార్లపూడి నీ కలుపుకొని అడ్డు రోడ్డు వరకు 24 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణాలకు సంబంధించి దార్లపూడి వద్ద శుక్రవారం ఆమె చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ముందుగా హెూం మంత్రి వంగలపూడి అనిత భూమి పూజ కార్యక్రమాన్ని చేశారు ఆమెతోపాటు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. దార్లపూడి గ్రామానికి వచ్చిన ఆమెకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ రహదారిని పట్టించుకోలేదని, దాన్ని దృష్టిలో ఉంచుకొని నర్సీపట్నం-రేవుపోలవరం రహదారి పనులకు 24 కోట్ల మంజూరు చేయడం జరిగిందని పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఈరోడ్డు వలన ప్రజలు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని ఈ రహదారిలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగాయని దానికి గల కారణం గత ప్రభుత్వాలు వ్యవహరించిన తీరని అన్నారు. ప్రతిపక్షం ఉన్నప్పుడు ఈ రహదారి కోసంపాదయాత్ర





కూడా చేశానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. 24 లక్షలతో రహదారి నిర్మాణం చేపట్టడంతో ఈ ప్రాంతపు ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం లో సంక్రాంతికి కొన్ని రోడ్లు గుంతలు లేకుండా పూర్తి చేస్తామని చెప్పారు .గత ఐదు సంవత్సరాలుగా పంచాయితీల్లో ఒక్క రోడ్డు కూడా వెయ్యి లేకుండా కాలక్షేపం చేశారని విమర్శించారు.ప్రజలకు ఏ కష్టం లేకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వాన్ని దేనిని అనితమ్మ అన్నారు. ప్రస్తుతంమహిళల స్వయం ఉపాధిపై దిష్టి సారించామని అన్నారు .గ్రామాలు-మండలాలు కనెక్టవీటి ఉండే రోడ్లుకు టోల్ గేట్లు ఉండవని ఆమె చెప్పారు.త్వరలో ఇందేశమ్మవాక రోడ్డు కూడా పూర్తి చేస్తామని చెప్పారు.గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరిగే అని అప్పటి పనులే కనిపిస్తున్నాయి తప్ప గత ప్రభుత్వంలో ఒక పని కూడా జరగకుండా కాలక్షేపం చేశారని విమర్శించారు. పాయకరావుపేటజి మంత్రి అయ్యాక మరింత బాధ్యత పెరిగిందని ఆ బాధ్యత ప్రకారం చేస్తానని బాధ్యతను ఏనాడు విస్మరించారని ఆమె చెప్పారు. అనంతరం జెసిబి నీ ఆమె నేరుగా నడిపి పనులు ప్రారంభించారు. ఆమెతోపాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, జడ్పిటిసి కాకర దేవి, పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గెద్దం బుజ్జి, వంగలపూడి గోవిందు, నల్లల వెంకటరాజు తో పాటు టిడిపి నాయకులు పలువురు ఉన్నారు.

# ఘనంగా సన్ ఇనిస్టిట్యూట్ ప్రెషర్స్ పార్టీ



సాగర్ నగర్, నవంబర్ 29, మేజర్న్యూస్:

సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ మేనేజ్మెంట్ ఫ్రెషర్స్ పార్టీని రాడీసన్ బ్లూ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 90 శాతానికి పైగా ప్లేస్ మెంట్లు సాధించడం సాధారణమైన విషయం కాదన్నారు. సన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు విదేశాల్లో సైతం తారస పడుతుంటారని, ఆ విద్యాసంస్థకు ఇది గర్వ కారణమని చెప్పారు. తమ చదువు కోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలను మర్చిపోకుండా, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అందుకోవాలని విద్యార్థులకు సూచించారు. కెరీర్ ను నిర్ణయించుకోవడానికి ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనకు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వ్యాపారవేత్త కంకటాల మల్లిక్, సన్ ఇనిస్టిట్యూట్ సీఎండి జాస్తి శ్రీకాంత్, ఆషా, గంటా రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ నవీన్ కుమార్ సేవలు మరువలేనివి

**మంత్రి రాజశేఖర్**



గాజువాక, నవంబర్ 29 మేజర్న్యూస్:

విశాఖ స్టీల్ జనరల్ హాస్పిటల్ హెచ్ ఓ డి డాక్టర్ ఏ.పీ నవీన్ కుమార్ జి ఎం (ఎం అండ్ హెచ్ ఎస్) ఈనెల ఉద్యోగ విరమణ పొందుతున్న నేపథ్యం లో స్టీల్ ప్లాంట్ ఇంటెక్ యూనియన్ నాయకులు డాక్టర్ నవీన్ నీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంటెక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజ శేఖర్ మాట్లాడుతూ డాక్టర్ నవీన్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. హెచ్వోడిగా బాధ్యత లు చేపట్టిన తరువాత హాస్పటల్ లో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అదేవిధంగా వి ఎస్ జి హెచ్ లో పనిచేస్తున్న డాక్టర్లు అందరూ కూడా డాక్టర్ నవీన్ ను ఆదర్శంగా తీసుకోవాలి అని కోరారు, తరువాత డాక్టర్ నవీన్ గారు మాట్లాడుతూ హెచ్ ఓ డి గా బాధ్యతలు చేపట్టిన తరువాత హాస్పటల్ సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఇంటెక్ నాయకులు అందించిన సహకారాలను కొనియాడుతూ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్ర రావు, మెడికల్ జగదీష్, ఆకుల నూకరాజు, రమణ మూర్తి, హాస్పటల్ సిబ్బంది గోపాలకృష్ణ , మోహన్ కుమార్, కారు రమణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విత్తనం నుంచి జ్ఞానాన్ని పంచేందుకే ప్రత్యేక వేదిక : పర్యావరణ వేత్త సోహన్

డుంబ్రిగుడ, నవంబర్ 29 మేజర్ న్యూస్:-ఆదివాసీలు సాగు చేసే భూమి సారం, విత్తనాల నుంచి జ్ఞానాన్ని పంచేందుకు ప్రత్యేక వేదిక అవసరమని ప్రముఖ పర్యావరణవేత్త సోహన్ పేర్కొన్నారు. రైతుసాధికార సంస్థ, సంజీవిని ఆధ్వర్యంలో కిల్లోగుడలో విత్తనం, భూమి సారంపై సమాచారాన్ని పంచేందుకు అవసరమైన చర్యలపై ప్రత్యేక చర్చా వేదిక శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సోహన్ మాట్లాడుతూ ఈ వేదిక ప్రధానంగా రైతుల మేలు కోసం ఏర్పాటు జరగాలని సూచించారు. తరువాత విద్యార్థులు, టూరిస్టులకు వీటిపై అవసరమైన పూర్తిస్థాయి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ ప్రతినిధి డేవిడ్ మాట్లాడుతూ ఇప్పటి వాతావరణానికి భిన్నంగా పర్యాటకం ఉండాలన్నారు. పర్యాటకులకు మైలేన సమాచారం అందించి, భావితారాలకు తోడ్పడే విధంగా దోహదపడాలని సూచించారు. వాసన్ సంస్థ ప్రతినిధి నర్సింహ మాట్లాడుతూ ఆదివాసీలు పండించే పంటల్లో కొన్ని నూతన విధానాలను అనుసరించడం ద్వారా మేలైన



దిగుబడులు సాధించవచ్చన్నారు. కేవలం లేత నారును నాటుకుంటే మేలైన ప్రయోజనం చూకూరుతుందన్నారు. ఇలాంటి విషయాలపై మరింత ప్రచారం నిర్వహించేందుకు వేదిక ఏర్పాటు అవసరమన్నారు. ఏజెన్సీలో ఎక్కడా లేని విధంగా దీనిని అరకు సమీపంలోని కిల్లోగుడలో ఏర్పాటు చేస్తే అన్ని విధాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. గిరిజన ఫెసిలిటేటర్ జయశ్రీ మాట్లాడుతూ మట్టితో ఉన్న

సంబంధం వల్లే ఆదివాసీలకు ఆనందం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం ముఖ్యమనే విషయాన్ని చాలావరకు మర్చిపోతు న్నారన్నారు. దాని ప్రాధాన్యత, వాటిని అనుసరిస్తే వచ్చే ప్రయోజనాలను అందరికీ అందించాల్సిన భాద్యత సంస్థలపై ఉందన్నారు. ఇలాంటి సమాచారాన్నంతటినీ ఒకే వేదికపై పంచుకునే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన రైతు సాధికార సంస్థ రాష్ట్ర రిసోర్స్ పర్సన్, సంజీవిని డైరెక్టర్ దేవుళ్లు మాట్లాడుతూ సాగులో నూతన విధానాలను అనుసరించడం ద్వారా ఎకరాకు మూడు క్వింటాళ్లు వచ్చే చిరుధాన్యాలను, 19 క్వింటాళ్లకు పెంచామన్నారు. కేవలం సాగులో పద్ధతి మార్చడం ద్వారానే ఇది సాధ్యపడిందన్నారు. ఆదివాసీలు పూర్వం నుంచి పండించే దేశీ విత్తనాల్లో మేలైన పోషకాలున్నాయని, ఈ విషయాన్ని అందరికీ తెలియజెప్పాలనే ఉద్యేశ్యంతోనే ఈ చర్చా వేదిక ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా రసాయనాలతో నిర్జీవంగా మారిన భూమి తిరిగి పునరజ్జీవం చెందేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవసరమైన సమాచారాన్ని అందరికీ వివరిస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. అటు ఇటు శాఖ అధికారి భాస్కర రావు, సీడబ్ల్యు ఎస్ సంస్థ పత్రినిధి బుద్ర, ఆదివాసీ మిత్ర సభ్యులు మత్స్యరాజు, వాసన్ ప్రతినిధి ప్రసాద్, రైతు సాధికార సంస్థ ప్రతినిధులు రామచంద్ర, పండన్న, రైతు శాస్త్రవేత్తలు పలువురు పాల్గొన్నారు.

## జెడ్ పి ఎఫ్, ఎపి జి ఎల్ ఐ, జి పి ఎఫ్ రుణాలు మంజూరు చెయ్యాలి : పి అర్ టి యు



డుంబ్రిగుడ, నవంబర్ 29 మేజర్ న్యూస్

– ఉపాధ్యాయులకు వర్తించాల్సిన జడ్ పి ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, జి పి ఎఫ్ రుణాలను వెంటనే మంజూరు చేయాలని పి ఆర్ టి యు సంఘ మండల జిల్లాస్థాయి నాయకులు కే లక్ష్మయ్య( అధ్యక్షుడు), శెట్టి అప్పలరాజు( జిల్లా కార్యదర్శి), ఎం శ్రీను( ఉపాధ్యక్షుడు) ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. కుటుంబ అవసరాలతో పాటు పిల్లల చదువులకై దాచుకున్న తమ జీవితాల్లోని కొంత డబ్బులను గత ప్రభుత్వం వినియోగించుకోవడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. తమ డబ్బులను ప్రభుత్వం వినియోగించడం వల్ల కుటుంబ అవసరాలకు వినియోగించడానికి డబ్బులు లేక అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రుణాలను మంజూరు చేయాలని వారు కోరారు. అలాగే గతంలో పెట్టుకున్న ఈ ఎల్ ఎస్ సంబంధిత సెలవులను వెంటనే మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో దసల వారిగా ఆందోళనలు చేయడానికి కూడా వెనుకాడ బోమని వారు చెప్పారు.

# వరిపంట దిగుబడులు నిర్ధారణకు పంట కోతప్రయోగాలు

**రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమ సుందర్.. 15 మండలాల్లో పంట మార్పి డి విధానం...డి పి ఎం షణ్ముఖరాజు వెల్లడి పాల్గొన్న ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ గొల్లు అన్నపూర్ణ**

గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి వరి పంట దిగుబడు లను నిర్ధారించేందుకు పంట కోత ప్రయోగాలు చేపట్టడం జరుగు తోందని పార్వతీపురం మన్యం జిల్లా రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమ సుందర్ అన్నారు. మండలంలోని సంతోషపురం పంచాయతీ పరిధిలో ఖడ్గవలస గ్రామంలో వరుసగా ఐదు సంవత్సరాలు నవధాన్యాలు వేసిన రైతు ఎం రేగునాయుడు పొలంలో, అదేవిధంగా ఒక సంవత్సరం నవధాన్యాలు వేసిన రైతు యం కృష్ణమూర్తి పొలంలో పంట కోత ప్రయోగం చేపట్టారు. ఈసందర్భంగా రీజనల్ టెక్నికల్ అధికారి హేమ సుందర్ రైతులతో మాట్లాడుతూ మారుతున్న శాస్త్ర సాంకేతిక పరి జ్ఞానాన్ని వినియోగించు కోవాల న్నారు. అలాగే రైతుల యొక్క క్షేత్రాలలో నూతన పద్ధతులు ద్వారా, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను, తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలు ఎంపిక చేసుకుని ఆచరించడ%శీ% వలన తక్కువ కాలంలో త్వరగా రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. ఐదు సంవత్సరాలు నవధాన్యాలు వేసుకున్న రైతు పొలంలో 5లి5 లో పంట కోత ప్రయోగంలో 15.32 కేజీలు రావడం, మొత్తం ఎకరాకు 2482 కేజీలు రావడం జరిగినది అంటే ఎకరాకు 30 బస్తాలు(82 కేజీలు) దిగుబడి రావడం జరిగిం దన్నారు. అలాగే ప్రథమ సంవత్స రం నవధాన్యాలు వేసిన రైతు పొలంలో 5లి5 పంట కోత ప్రయో గంలో 13.2 కేజీలు దిగుబడి రావడం, ఎకరాకు మొత్తం 2138 కేజీలు నిలబడి వచ్చింది. ఎకరాకు 26 బస్తాలు(82 కేజీలు) దిగుబడి రావడం జరిగింది. ప్రతి సంవత్సరం నవధాన్యాలు రైతులు వేసుకోవడం వల్ల ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల సూక్ష్మ, స్థూల పోషకాలు సమృద్ధిగా లభించడం వల్ల పంటలు ఏపుగా పెరిగి , పురుగులను తెగు ళ్ళును తట్టుకునే స్వభావం కలిగి దిగుబడులు ఆశాజనకంగా వస్తు న్నాయన్నారు. ఈపంట కోత ప్రయోగం ద్వారా నిర్ధారణ అయిం దన్నారు. ఈమేరకు ప్రతి రైతు వరి వేసే క్షేత్రాలలో





తప్పనిసరిగా నవ ధాన్యాలు వేసుకోవడం వలన, వేరు వ్యవస్థ బాగా ఉండి పిలకలు ఎక్కు వగా వచ్చి వెన్నులోని గింజలు సంఖ్య ఎక్కువగా ఉండి దిగు బడులు పెంచుకునే అవకాశం కలుగుతుందని మరియు భూమికి సారవంతం చేసినచో రైతులు ఏ పంటలు వేసినా దిగుబడులు అనుకూలంగా వస్తాయన్నారు. సారవంతం లేని యెడల పెట్టు బడులు పెరిగి, దిగుబడులు తగ్గి నష్టపోవడం జరుగుతుందన్నారు. పంట కోత ప్రయోగం ద్వారా ఒక ఎకరాలు వచ్చే దిగుబడిని అంచనా వేయొచ్చని రైతులందరూ కూడా నవధాన్యాలు వేసుకుని అధిక దిగుబడులు సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించడం జరిగింది.

అదేవిధంగా రీజనల్ పరిధిలోని అన్ని మండ లాల్లోని గ్రామాలలో ఈవిధంగా పంట కోత ప్రయోగాలు సిబ్బందితో నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా డి.పి యం పి.షణ్ముఖరాజు మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో పంట మార్పిడి విధానం ద్వారా ఈఖరీఫ్ సీజన్లో అపరాల పంటలైన పెసలు, మినుములు, ఉలవలు, కొమ్ము సెనగ ,వేరుశనగ మొదలగు పంటలు వేసుకోవడం వలన అదనపు ఆదాయంతో పాటు ,పంటల వైవిధ్యం సాధించడం జరుగుతుందని , పురు గులు-తెగుళ్లు తట్టుకునే సామర్థ్యం పంటలు కలిగి ఉంటాయన్నారు. ఏడాది పొడవునా పలు పంటలు పండించుకోవడం వల్ల భూమిని కప్పి ఉంచడం వలన భూమిలో నత్ర జని, మరియు సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని, రైతుకు మేలు చేసే రైతు మిత్రులైన వానపా%శీ%లు మొదలగునవి వృద్ధి చెందుతాయని ప్రతి రైతు కూడా తమకున్న పూర్తి విస్తీర్ణంలో ఏడాది పొడవున పంటలు పండించుకోవడం వలన ఆర్థిక అభి వృద్ధి సాధించడంతోపాటు కుటుంబ ఆహారభద్రత సాధించడం జరుగు తుందన్నారు. అపరాలును బీజా మృతంతో విత్తన శుద్ధి చేసి వరి క్షేత్రాలలో వేయించడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ గొల్లు అన్నపూర్ణ, మాస్టర్ ట్రైనర్ ఎం స్వామినాయుడు సిబ్బంది దత్తి వెంకటనాయుడు, జానకి, రైతులు పోలినాయుడు , గుంపస్వామి తది తరులు పాల్గొన్నారు.

## చలి సింగం లో సమరయోధుడు బిర్సాముండా జయంతి వేడుకలు



రావికమతం నవంబర్ 29 మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు , ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా జయంతి వేడుకలు మండలంలో గిరిజన గ్రామం చలి సింగం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చోడవరం నియోజవర్గ జనసేన ఇన్ చార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిర్సా ముండా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం, భూములపై బలవంతపు పన్ను వసూలు పై బ్రిటిష్ వారిని ఎదిరించిన పోరాట యోధుడు బిర్సా ముండా అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ పోరాటంలోనే 25 ఏళ్లకే బ్రిటిష్ వారి చేతిలో మరణించిన బిర్సా ముండా ఆదివాసులకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. స్వతంత్రం సిద్ధించి 75 ఏళ్ల అయినప్పటికీ నేటికీ తమ గ్రామానికి పక్క రహదారి లేదని , పూర్తిస్థాయి త్రాగునీటికి సైతం నోచుకోలేదని గిరిజనులు రాజు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన రోడ్డు సౌకర్యం కల్పిస్తానని పి వి ఎస్ ఎన్ రాజు హామీ ఇచ్చారు.

# అవయవదానంతో అభాగ్యులకు ఆసరా

## - టిడిపి నాయకులు గంటా రవితేజ

భీమునిపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

పరులకు సాయం చేయాలన్న ఆలోచన, అభాగ్యులకు ఆసరా అందించాలన్న దృక్పదం చాలా గొప్పదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు టిడిపి నాయకులు గంటా రవితేజ అన్నారు.బెస్ట్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవయవదానంపై భీమిలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గంటా రవితేజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, సంస్థ వ్యవస్థాపకులు పల్లా సూరిబాబు, 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి పాల్గొన్నారు. భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి గంటస్థంభం వరకు 500 మందితో ర్యాలీ చేసి ప్రజల్లో అవయ వదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంటా రవితేజ మాట్లాడుతూ మరణించిన తరువాత కూడా జీవించడం, జీవించి ఉన్న అభాగ్యులను అక్కున చేర్చుకొని ఉన్నతమైన సేవలు అందించడానికి ముందుకు వచ్చిన బెస్ట్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు బాగా నిర్వహించాలని నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వారి దగ్గరనుండి వారి కుటుంబ సభ్యుల ధాత్రుత్వంతో పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజ్ కి అందించినట్లయితే ఎంతోమంది అభాగ్యులకు ప్రాణాలు కాపాడొచ్చని అన్నారు. ఈ దేహం విడిచాక మట్టిలో కలిపేస్తే వృధా అవుతుందని కానీ అవయవదానం లేక ఎంతోమంది ఆసుపత్రిలో ఎదురు చూస్తున్నారని అన్నారు. రక్తదానం, శరీర దానం, నేత్ర దానం, విద్యాధానం ఎంత గొప్పదో అంతకంటే అవయవదానం గొప్పదని అన్నారు. దయచేసి అందరికీ రిక్వెస్ట్ చేస్తున్నాను అవయవదానంకి సహకరించాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. వ్యవస్థాప కులు పల్లా సూరిబాబు మాట్లాడుతూ నిజ జీవితంలో కళ్ళకు కనిపించే కొన్ని దృశ్యాలు, నా సహచర ఆత్మీయులు పడే బాధలనుండి వచ్చిన ఆలోచనే ఈ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుకు నిదర్శనమని అన్నారు. తప్పకుండా పెద్దలు సహకారంతో ప్రజల ప్రేమాభి మానాలతో మంచిగా ట్రస్ట్ ను నడిపి అందరికీ ఉపయోగ పడేవిధంగా ఆలోచన చేస్తామని అన్నారు. 2వ వార్డు కార్పొ రేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి మాట్లాడుతూ అవయవదానం అంటేనే ఒళ్ళు గగుర్పొడుస్తుందని అలాంటిది ఇలాంటి వ్యవ స్థను ఏర్పాటు చేయాలన్న తపన వచ్చిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్ర మంలో అవయవదాన చైర్ పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి, వినోద్ బాబు, ట్రస్ట్ వైస్ చైర్మన్ తుపాకుల సంతోష్ రాజ్, సెక్రటరీ అప్పలనాయుడు, సభ్యులు లక్ష్మణ్, అప్పలరాజు రమణ, పురుషోత్తం, హరీష్, మూర్తి, సురేష్, సతీష్, రాఘవ, సాయితో పాటు డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ జ్యోతి కుమారి, గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎమ్ పొన్నగంటి రమణ, జూనియర్ కాలేజీ ఇంచార్జ్ సత్యవతి, మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎమ్ ఐ. వెంకటరావు, జూనియర్ కాలేజ్ ఎమ్ ఎల్ టి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు. ఒంటి గంటలకు ప్రభుత్వ కళాశాల నుండి ఎస్. ఎస్. ఎస్. విద్యార్థులు, డైట్ విద్యార్థులు భోజ నం చేయకుంట ర్యాలీ పాల్గొన్నారని పి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షులు కనకల సన్యాసినాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు.



## విద్యుత్ స్తంభాలకు మర్రి ఊడల్ల వేలాడుతున్న కేబుల్ వైర్లు




సీతమ్మధార నవంబర్ 29 ( మేజర్ న్యూస్ )

సీతమ్మధార లో ఏ కరెంటు స్తంభం చుసిన విద్యుత్ అధికారులు, మరియు కేబుల్ నెట్వర్క్ నిర్వహించే వారి నిర్లక్ష్యం కొట్టవచ్చినట్టు కనబడుతుంది విద్యుత్ అధికారులు పట్టించుకొకకోవడం వల్ల కేబుల్ వైర్ లు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు కేబుల్ వైర్లు రన్ చేయడం మిగులు కేబుల్ వైర్ ను ఆదే కరెంటు స్తంభానికి కట్టులు కట్టాలాగా వేలాడదీస్తున్నారు ఇలా అన్ని నెట్వర్క్ కంపెనీలు కేబుల్ వైర్లను లూజుగా ఆ స్తంభాలకే వదిలేస్తున్నారు దానివలన ఆ వైర్లు కిందకు వేలబడి ఉంటున్నాయి ఒక్కొక్కసారి కరెంటు అంతరాయం కలిగినప్పుడు లైన్ మాన్ కరంటు స్తంభం ఎక్కాలంటే తల ప్రాణం తోకకు వస్తుందిదాని వాపోతున్నారు నడిచి వెళ్లే వారికీ,వాహనాలు పై ప్రయాణం చేసే వారికి, తగులుకొని గాయాలు పాలవుతున్నారు ఇకనైనా దీనికి సంబదించిన అధికారులు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నారు.

## టిడిపి సభ్యత్వాల నమోదులో యువత, మహిళలు అధికం :గంటా రవితేజ

ఆనందపురం నవంబర్ 29 మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నడూ లేనివిధంగా సభ్యత్వాల నమోదుకు యువత, మహిళలు అత్యధికంగా స్పందిస్తున్నారని తెలుగుదేశం యువ నాయకులు గంటా రవితేజ అన్నారు. ప్రియతమ నాయకులు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం ఆనందపురం మండలం అన్ని పంచాయతీలలో ముమ్మరంగా సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారని శుక్రవారం ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీలో ఆయన పాల్గొని తెలుగుదేశం ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాలు నమోదు కావాలని అన్నారో.. ఆరోజు నుండి సభ్యత్వాల నమోదుకు యువత, మహిళలు అత్యధికంగా ముందుకు వచ్చి చేయించుకుంటున్నారని అన్నారు. స్థానిక సర్పంచ్ బి ఆర్ బి నాయుడు మాట్లాడుతూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో ప్రజలు కార్యకర్తలు చూపే ఈ పరిణామం గత వైసిపీ ప్రభుత్వంలో పడిన బాధలు, ఈ కూటమి ప్రభుత్వం మీద ఉండే నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా రాష్ట్రంలో ఎంత లోటు బడ్జెట్ ఉన్నా అనుకున్న మాట ప్రకారం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెడుతూ పాలన సాగిస్తున్నారని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదములు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాత్రాజు అప్పారావు స్థానిక సర్పంచ్ బి ఆర్ బి నాయుడు ఎర్ర రాజు గన్రెడ్డి రమేష్ మజ్జి రమేష్ నాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి కౌశల్ పోటీలకు జోగంపేట హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

### పాఠశాల కోఆర్డినేటర్ ఎం భాను చందర్ వెల్లడి



గొలుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ : కౌశల్ సైన్స్ ప్రతిభ పోటీలు 2024 జిల్లాస్థాయి పోటీలకు జోగంపేట ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల నుండి 14 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశాల కోఆర్డినేటర్ ఎం భానుచందర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం కుమారి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలో జరిగిన కౌశల్ వివిధ పోటీల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాణించారని అలాగే జిల్లా స్థాయిలో కూడా ఉన్నత ప్రతిభ కనబరిచి ఈ ప్రాంతానికి జోగుంపేట పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంపీ శ్రీనివాసరావు బి అప్పారావు కే బాబురావు ఎన్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి తుహిన్ సిన్హా చేతుల మీదుగా కృష్ణా దేవి పేట ఎస్సైకు ప్రశంసా పత్రం





గొలుగొండ, నవంబర్ 29 మేజర్ న్యూస్ : గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన నిందితులను అత్యంత సాకతక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కృష్ణదేవి పేట ఎస్సై తారకేశ్వరరావుకు, భీమవరం చెక్పోస్ట్ పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంస పత్రంతోపాటు నగదు అందించారు. కర్ణాటక చెందిన ఇద్దరు వ్యక్తులు కారులో 12 లక్షల 50 వేల రూపాయలు నగదుతో ఏజెన్సీ ప్రాంతానికి రావడం పోలీసులు మెగా ఎక్కువ కావడంతో అక్రమ రవాణా చేయలేమని భావించి 25 కేజీలు గంజాయిని లక్ష 25 వేలు కొనుగోలు చేసి ఖర్చులు పోను 11 లక్షల 6వేల నగదును కారు ఇంజన్ భాగంలో అమర్చి తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో వంపుల ఘాట్ రోడ్ నుండి అయితే పోలీసులు వాహన తనిఖీలు అధికంగా ఉన్నాయని భావించి రాజమండ్రి వైపు వెళ్తుండగా కృష్ణ దేవి పేట అల్లూరి సీతారాముల పాటు వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు పట్టుపడ్డారు దీంతో కృష్ణ దేవి పేట పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు దీంతో వాహన తనిఖీల్లో పాల్గొన్న కృష్ణ దేవి పేట వై తారకేశ్వరరావుకు సిబ్బంది కె. సర్వేశ్వరరావు, కే ఆంజనేయులు, ఏవివి అప్పారావు కే చిరంజీవి ఏవి సతీష్ పి గోవిందరావు కె జి నాయుడు లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి పూర్తిస్థాయిలో నిరోధించేందుకు పోలీస్ శాఖ సిబ్బంది అనిత్యం చర్యలు చేపడుతున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## పోలీస్ చెక్ పోస్ట్ వద్ద సోలార్ కెమెరాలు ఏర్పాటు

### -ఎస్ ఐ కే వెంకట సురేష్

పాచిపెంట, నవంబర్ 29, మేజర్ న్యూస్:



పి కోనవలస పోలీస్ చెక్పోస్ట్ వద్ద మరింత నిఘా పటిష్టత చేయడం కోసం సోలార్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్సై కే వెంకట సురేష్ మాట్లాడుతూ రాత్రి సమయాలలో మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగనీయకుండా ఉండేందుకు ముందస్తు చర్యలులో భాగంగా ఈ కెమెరాలను పెట్టడం జరిగిందని తెలిపారు. అలాగే రాత్రి సమయాలలో కూడా విజిబులిటీ సక్రమంగా ఉండే వధంగా ఏర్పాటు చేయడం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రతలో భాగంగా మోటార్ వెహికల్ డ్రైవర్లకు ఘాట్ రోడ్డు ఎక్కేటప్పుడు అదే విధంగా ఎందుకు దిగిన తర్వాత రాత్రి సమయంలో నిద్ర కారణంగా ప్రమాదాలు అవకుండా ఉండేందుకు తోడ్పడతాయని తెలిపారు. దీనివలన నిద్రమత్తులో జరిగే ప్రమాదాలను నియంత్రించవచ్చని అన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం పై వారపు సంతలో ప్రచారం



దుంబ్రిగుడ, నవంబర్ 29 మేజర్ న్యూస్:

ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ మండలంలోని అరకు సంత గ్రామంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రేమ సాగర్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారాన్ని చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చేనెల 1 నుంచి ప్లాస్టిక్ వినియోగినాన్ని నిషేధించబడుతుందని షాపుల యజమానులకు చెప్పారు. కలెక్టర్ ఆదేశాలను ధిక్కరిస్తూ ఎవరైనా ప్లాస్టిక్ వినియోగాన్ని చేపడుతున్నట్లు తెలిస్తే అటువంటి వారిపై 500 రూపాయలు నుంచి వెయ్యి రూపాయలు వరకు జరిమానా విధించబడుతుందని సూచనప్రాయంతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ కార్యదర్శి వల్లి భాయ్, పోతంగి పంచాయతీ సెక్రటరీ నక్కిన విజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది శెట్టి రమేష్, పలువురు పాల్గొన్నారు.

## క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించిన గంటా

విశాఖపట్నం, నవంబర్ 29 మేజర్ న్యూస్




ఎం.వి.పి. కాలనీ అప్పుఘర్ సమీపంలోని గాదిరాజు ప్యాలెస్ లో క్రెడాయ్ 10 వ ప్రాపర్టీ ఎక్స్ పో – 2024 ను శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో అపార్ట్మెంట్ ల సమాచారం ఒకే ప్రాంగణంలో లభ్యమవుతుందని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. అనంతరం ప్రాపర్టీ షో లోని స్టాల్స్ ను సందర్శించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త కంకటాల మల్లిక్, క్రెడాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 30 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు

### -అందించిన నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, నవంబర్ 29 మేజర్ న్యూస్

: మహా విశాఖ నగరపాలక సంస్థలో 30 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శుక్రవారం తన కార్యాలయంలో అందించారు.మహా విశాఖ నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు 30 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను అందించడం జరిగిందని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో ఒక వర్క్ ఇన్స్పెక్టర్, పదిమంది ఆఫీస్ సబార్డినేట్లు, ముగ్గురు పిహెచ్ మేస్త్రిలు, నలుగురు పిహెచ్ వర్కర్లు, 12 మంది మజ్దూర్లు మొత్తంగా 30 మందిని జీవీఎంసీలో నియమిస్తూ ఉత్తర్వులను అందించామని ఆమె అన్నారు. ఈ 30 మంది సంబంధిత విభాగాల్లో వెంటనే విధుల్లో చేరి ఉద్యోగాలను చిత్తశుద్ధితో నిర్వహించి మహావిశాఖ నగరపాలక సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందించాలని వారికి ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

## గత రెండు దశాబ్దాలుగా పనులకు నోచుకోని డ్రైనేజీ కాలువ



ఆనందపురం నవంబర్ 29 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలో లోడగవానిపాలెం పంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో ఉన్న సైడ్ కాలువ గత 20 సంవత్సరాలు నుండి ఇటువంటి పనులకు నోచుకోవడం లేదని, స్థానిక సర్పంచ్ కార్యదర్శికి సమాచారం అందించినప్పటికీ సంబంధిత అధికారులు నాయకులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు సమస్య చెప్పినప్పటికీ పరిష్కారం కాదని ఈ మురికినీరు వలన తీవ్రమైన దుర్గంధం వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని, సీజనల్ వ్యాధులు ప్రమాదం ఉన్నందున సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆరోగ్య సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం హెూం మంత్రికి వినతి పత్రం

రావికమతం నవంబర్ 29 మేజర్ న్యూస్

పునర్ విభజన సాకుతో ఏఎన్ఎం లు ను మారుమూల ప్రాంతాలకు బదిలీ చేయడం రద్దు చేయాలని హెూం మంత్రి అనితకు అనకాపల్లి జిల్లా తెలుగు నాడు మెడికల్ అండ్ ఎంప్లాయిస్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. శుక్రవారం నక్కపల్లిలో హెూం మంత్రి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో స్వచ్ఛ ఆరోగ్య సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేసేరు. అనకాపల్లి జిల్లాకు చెందిన ఏఎన్ఎం లు ను మాత్రమే మారుమూల ప్రాంతాలకు బదిలీ చేశారని వీటిని రద్దు చేయాలని కోరారు. 32 ఏళ్లు సీనియార్టీ ఉన్న ఏఎన్ఎం లకు ప్రమోషన్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా నుంచి అల్లూరు జిల్లాకు డిప్యూటేషన్ పై వెళ్లిన హెల్త్ అసిస్టెంట్ లో తక్షణం రిలీవ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ ఆధారిత హాజరు ప్రక్రియ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖల పనులు



మాత్రమే ఏఎన్ఎం లు నిర్వహించేలా జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు అనకాపల్లి జిల్లాలో అయ్యేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే భూములను రెవిన్యూ రికార్డ్స్‌లో నమోదు చేస్తాము



## : ల్యాండ్ సర్వే ఇన్స్పెక్టర్

లక్కవరపుకోట, నవంబర్ 29, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్రలో విశాఖ పట్నం నుంచి రాయ్ పూర్ వరకు కొత్తవలస మండలము సంతపాలెం నుంచి రామభద్రాపురం వరకు నిర్మించిన 75 కిలోమీటర్ల 130 సీ డి గ్రీన్ ఫీల్డ్ హై వే భూములను రెవిన్యూ రికార్డ్స్ లో నమోదు చేస్తున్నామని ల్యాండ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ చౌదరి వెంకటరావు తెలిపారు శుక్రవారం ఎల్ కోట రెవిన్యూ కార్యాలయము లో రికార్డ్స్ ను ఆయన మండల సర్వేయర్ తో కలిసి పరిశీలించారు గ్రీన్ ఫీల్డ్ హై వే నిమిత్తము ఎల్ కోట మండలములో నిడిగట్టు రెవిన్యూ లో ప్రభుత్వ భూమి 29.55 ఎకరాలు జిరాయితీ భూమి 16.63 ఎకరాలు అలాగే భీమాలిలో ప్రభుత్వ భూమి 23 ఎకరాలు జిరాయితీ భూమి 4.45 ఎకరాలు హై వే నిర్మాణములో వినియోగించారు అని వీటి వివరాలు రికార్డ్స్ లో నమోదు చేస్తాము అన్నారు ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ వెంకటరావు ఐ కె పీ సర్వేయర్ రమేష్ లు పాల్గొన్నారు.

# బాడంగి హైస్కూల్లో రుచికరమైన భోజనం

బాడంగి, నవంబర్ 29, మేజర్‌న్యూస్



స్థానికజడ్పీ హైస్కూల్ లో మధ్యాహ్నం భోజన పథకాన్ని శుక్రవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆకస్మికంగా పరిశీలించారు మెనూ ప్రకారం వైట్ రైస్ బాయిల్డ్ ఎగ్ , ఆకుకూరలతో కూడిన దాల్ తయారు చేయడం జరిగిందని వీటితోపాటుగా చిక్కి కూడా మెనూ ప్రకారంగా ఇచ్చారు పాఠశాలలో 454 మంది విద్యార్థులకు గాను 396 మంది హాజరు అయ్యారని రికార్డులు పరంగా హాజరు మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల హాజరు సరిపోయినట్లు ఇందులో టెస్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారంగా రిపోర్టును కూడా గత నెల రోజులది పరిశీలించిన పిమ్మట అన్ని రోజులు కూడా ఈ టెస్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ తో పాటుగా నేటి వి కూడా వాటితో పాటు పరిశీలించారు విద్యార్థులమధ్యాహ్న భోజన పథకంలోఅన్ని వంటకాలు రుచి కరంగాను పిల్లలకి సరిపడే విధంగాను ఉండడం గమనించి ఎంపీడీవో సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులకు నిత్యం ఈ విధంగానే రుచికరమైన ఆహారము అందించాలని వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు దీంతో పాటుగా పిల్లల ఉపయోగించేటటువంటి టాయిలెట్స్ ని పరిశీలించారు వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం కావలసిన బాలికల హాస్టల్ వసతి భవనం మరమ్మత్తు పనులు పరిశీలించి సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు కు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంఈఓ రాజేశ్వరి హెచ్ఎం దత్తి సత్యనారాయణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి ఆటల పోటీలకు హై స్కూల్ విద్యార్థులు

బాడంగి, నవంబర్ 29, మేజర్‌న్యూస్



స్థానిక జడ్పీ పాఠశాలకు చెందినా విద్యార్థులు కోరాడ పవన్,కండిరమ్య తిరుపతిలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ క్రీడలో పాల్గొని ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ఆడనున్నారని పాఠశాల పిడి బంగారునాయుడు తెలిపారు శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాటీంతో పాటు ఆడి స్టేట్ సెకండ్ ప్లేస్ రావటంలో కీలక భూమిక వహించిన ఇదే పాఠశాల విద్యార్థులు పి లవకుమార్,బి చైతన్య, నిఖిల్ లోకేష్ మరియు బాలికలు టీం తరపున సాఫ్ట్ బాల్ స్టేట్ ద్వితీయ స్థానం సాధించిన జిల్లా జట్టులో ఆడిన ఎ ప్రియాంక,ఎం ప్రసన్న,పి రేవతిని అదేవిదంగా సాఫ్ట్ బాల్ స్టేట్ సెకండ్ ప్లేస్ సాధించిన బాయ్స్ టీంలో ఉన్న ఎస్ యస్వంత్ లు ప్రతిభ చూపారని ఆయన అన్నారు ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు వారికి శిక్షణ ఇచ్చిన పిడి బంగారునాయుడుని హెచ్ఎం సత్యన్నారాయణ,ఇంచార్జ్ హెచ్ఎం ఎల్ గోవిందరావు,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# చేతికి రావలసిన వరి పంటపై వరుణుడు కన్నెర్ర



పూసపాటిరేగ, నవంబర్ 29., మేజర్‌న్యూస్

వరి పంట రాశులు చేతికందాల్సిన సమయంలో వరుణుడు కన్నెర్ర చేయడంతో రైతులు దిగులు చెందుతున్నారు. గత పది రోజులుగా వాతావరణం మబ్బులు గా ఉండడంతో పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్న ఉద్దేశంతో బాగా పండిన వరి పంటలను రైతులు కోతలు కోశారు. ఏ వర్షాలు ముంచుకు వస్తాయా అని పండిన పంటలను మరింత వేగవంతంగా కోసి దెబ్బలు పెట్టుకునేందుకు రైతులు తమ ప్రయత్నాలలో భాగంగా వరి కోత యంత్రాలను కూడా ఏర్పాటు చేసుకుని చాలావరకు చాలా వరకు పంటలను కోత కోశారు. అయితే అనుకోకుండా తాజాగా తేలికపాటి వర్షాలు శుక్రవారం సాయంత్రం నుంచి పడుతుండటంతో రైతుల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతుంది. గతంలో కంటే తాజాగా పండిన ఈ ఖరీఫ్ కాలంలో ఎకరాకు 38 బస్తాల( క్వింటాల ) వరకు పంట అత్యధిక దిగుబడులు వచ్చాయి. పండిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని సొమ్ము చేతికొస్తుంది అన్న సమయంలో తాజాగా తేలికపాటి వర్షాలు కురవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. ఇదే వర్షాలు ఆగకుండా కొనసాగితే తాము ఆరుగాలం కష్టించి, పెట్టుబడి పెట్టి పండించిన పంట బూడిదలో పోసిన పన్నీరే అవుతుందని రైతులు గోడు వెల్లబోసుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

## - రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి- రైతు కూలి సంఘం (ఆం. ప్ర) రాష్ట్ర మహాసభల సావనీర్ ఆవిష్కరణ

బొబ్బిలి నవంబర్ 29, మేజర్‌న్యూస్



బొబ్బిలి పట్టణంలో తాపీ పనివారుల సంఘం ఆఫీస్ వద్ద ఏలూరులో నిర్వహించబడిన రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభల సావనీరు ఆవిష్కరణ సభ కళాసి సంఘ అధ్యక్షులు భోగాది అప్పలస్వామి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సావనీర్ ను ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రౌతు రామ్మూర్తి నాయుడు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం అన్ని వర్గాల వారు చదవాల్సిన మంచి పుస్తకమైన రైతుల సమస్యలే కాక బడుగు బలహీన వర్గాల సమస్యలు అన్ని కూడా ఈ పుస్తకంలో ఉన్నాయని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని యువతకు ఉపాధి కల్పించే విధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వలసలు అరికట్టాలని అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కండాపు ప్రసాద్ రావు (అడ్వకేట్) మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రధానంగా ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి ఉద్దేశించబడింది అని ఈ పుస్తకాన్ని చూసిన ఎవరికైనా అర్థమవుతుంది అని అన్నారు. అలాగే ప్రపంచీకరణ విధానాలు పెరుగుతున్న ఈ సమయంలో రైతులను కాపాడటానికి అన్ని సంఘాలు ఒకే తాటి పైకి వచ్చి పోరాడాలని అందులో రైతుకూలీ సంఘం(ఆం.ప్ర) ముందు ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రైతులు వీరోచితంగా పోరాడి రద్దు చేసుకున్నారని కానీ ప్రజలను మోసగించడంలో ఆరితేరిన ప్రభుత్వాలు వాటిని మళ్లీ దొడ్డి దారిన అమలుపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. కానీ రైతుల ఆదాయాన్ని డబుల్ చేస్తామని ఇచ్చిన హామీని గాలికి వదిలేసారని, రైతుల ఆదాయం పెరగకపోగా ఇంకా తగ్గిపోతుందని అన్నారు. మరోవైపు అసంఘటిత కార్మికులు సరైన జీతాలు లేక పనులు లేక నాన్న అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి, రోజురోజుకీ దిగజారిపోతున్న జీవన ప్రమాణాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం మాత్రమే సరైన మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.శ్రీనునాయుడు పాల్గొని ప్రసంగించారు. పార్వతీపురం మన్యం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.భాస్కర్ రావు. పట్టణంలోని కళాసీ సంఘం నాయకులు పిరిడి అప్పారావు, ఎర్రబాల అప్పారావు, రామకృష్ణ, నారాయణ వివిధ గ్రామాల నుంచి గిరిజనులు, రైతులు పాల్గొన్నారు.

# యంపిపి కార్యాలయాన్ని సందర్శించిన డెప్యూటీ సి ఇ ఓ



కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్

మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ డెప్యూటీ సిఇఓ డి సత్యన్నారాయణ శుక్రవారం సందర్శించారు రికార్ధులను తనికీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో యన్ ఆర్ జి యస్ నిధులతో వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పారా పురం గ్రామంలో స్మశాన వాటికకు వేసిన సి సి రోడ్డు పరిశీలించారు. సి ఇ ఓ తనికీ చేసిన సమయంలో యంపిడిఓ నీరజ కార్యాలయం సూపరెండెంట్ బసవ రాంప్రసాద్ (రాంబాబు) కార్యాలయం సిబ్బంది ఉన్నారు. అంతకు ముందు భామిని మండల పరిషత్ కార్య లయం సందర్శించారు.

# 20 మద్యం సీసాల పట్టివేత



పూసపాటిరేగ, నవంబర్ 29, మేజర్‌న్యూస్

మండలంలోని ప్యారాపురం కూడలి వద్ద మద్యం గొలుసు దుకాణంపై పోలీసులు శుక్రవారం దాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో వనం అసిరమ్మ గొలుసు దుకాణాన్ని నిర్వహిస్తుండగా ఎస్సై దుర్గాప్రసాద్ సిబ్బందితో కలిసి దుకాణంలో ఉన్న 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడమే కాకుండా ఐ సి రమ్మను అదుపులోకి తీసుకొని ఆమెపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆకస్మికంగా రైస్ మిల్లును తనిఖీ చేసిన ఆర్డీవో



తెర్లాం , నవంబరు 29, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చాముండేశ్వరి రైస్ మిల్లును బొబ్బిలి ఆర్డీఓ రామ్మోహన్రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ సందర్భంగా రికార్డులు ధాన్యం నిల్వలు తదితర అంశాలు పరిశీలించారు. అనంతరం మిల్లు యజమానితో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ధాన్యం సేకరణ చేయాలన్నారు. ఇంతవరకు ఎన్ని క్వింటాలు ధాన్యాన్ని సేకరించారని ఇంకా ఎన్ని క్వింటాలో సేకరించాల్సి ఉందని ఆయన ప్రశ్నించారు. రైతులకు తూ కంలో గాని పేమెంట్ జరపడంలో గానీ ఎలాంటి ఆరోపణలు వచ్చిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .అందుకు ధాన్య సేకరణలో ఎలాంటి లోపాలు లేకుండా జరపాలని ఆదేశించారు. అదే విధంగా కస్టోడియన్ వారి పనితీరును పరిశీలించే పలు రకాల సూచనలు చేశారు .ఈ సందర్భంగా ఆయనతో పాటు తాసిల్దార్ జె .హేమంత్ కుమార్ సివిల్ సప్లై డి.టి. స్వర్ణలత మిల్లు యజమాని బండి రామకృష్ణ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలిరూరల్, నవంబర్ 29, మేజర్‌న్యూస్:

మండలంలో పలు సచివాలయంలో ఆధార్ కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం చింతాడ, సి హెచ్ బొడ్డ వలస సచివాలయం లో ఆధార్ కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు తమ ఆధార్ కార్డు లలో ఏమైనా సవరణలు ఉంటే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడు మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

బాడంగి, నవంబర్ 29, మేజర్‌న్యూస్



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్తు బడ్జెట్ సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీపీ భోగి గౌరీ అధ్యక్షతన 2024-25 బడ్జెట్ సవరణతో పాటు 2025-26 అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, కో - ఆప్టేడ్ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు

# కలమటను కలిసిన సుడా చైర్మన్ " కోరికాన"

కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్



శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణను శుక్రవారం. ఆయన క్యాంపు కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన శ్రీకాకుళం అర్బన్ డవల ప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కోరికాన రవి కుమార్మ ర్యాద పూర్వ కంగా కలిశారు. కూటమి ప్రభుత్వంలో సుడా చైర్మన్‌గా నియమించడం పట్ల రవి కుమార్‌ను దుస్సాలువతో కప్పి సన్మానించి, కలమట అభినందించారు. సు డా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనిఆయన ఆకాంక్షించారు. తన పదవీ ప్రమాణ స్వీకారానికి జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణకు కోరి కాన ఆహ్వానించారు. ఈ కలయిక లో పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి గేదెల చైతన్య,మండల పార్టీ జనసేన కన్వీనర్ దొంపాక జయరాజ్.

# నీమాస్త్రంపై రైతులకు అవగాహన

బాడంగి, నంబర్ 29, మేజర్‌న్యూస్

మండలంలోని కోడూరు, పాల్తేరు, బాడంగి గ్రామాల్లో నీమాస్త్రం పై రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టువై సత్యనారాయణ శుక్రవారం అవగాహన కల్పించారు అపరాలు పంటలో తెగులు నివారణ కొరకు200 లీటర్లుడ్రమ్ములో180 లీటర్ల నీరు తీసుకునిగోమూత్రం 10 లీటర్లువేప ఆకులు 10 కేజీలుతీసుకొనిరెండు కేజీలు పేడ డ్రమ్ములో వేసి మూడు రోజులు మురగ పెట్టాలి నైవ దిశలో ఉదయం సాయంత్రం కలపాలి అప్పుడు నీమాస్త్రం తయారవుతుంది దీనిని ఆపరాల పంట పొలంలో పిచికారి చేయాలి దీనివలన రసం పీల్చే పురుగులుగుడ్లు, చిన్న చిన్న గొంగల్ పురుగులు అరికడుతుంది ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రైతులు ఐ సి ఆర్ పి లు టి రామలక్ష్మి, ఎం. సుభద్ర,ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రంలో ఉన్నటువంటి ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్ గురించి సిబ్బంది అవగాహన కల్పించడం

## - శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ అధికారి త్రినాథ స్వామి

శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్



వ్యవసాయ విధానాలలో మరియు క్లైమేట్ రెసిలియంట్ కు ప్రత్యామ్నాయంగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలబడిన ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న కార్యకర్తలను బలోపేతం చేసుకునే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ – రైతు సాధికార సంస్థ ద్వారా రాష్ట్రంలో పని చేస్తున్న క్షేత్ర కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ 5 రోజుల శిక్షణా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ అధికారి త్రినాథ స్వామి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి, అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ ధనుంజయ రావు ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి 30 వరకు మూడవ విడత శిక్షణా కార్యక్రమంలో 100 మంది కార్యకర్తలకు 2 బ్యాచ్ లుగా 100 మందికి ప్రకృతి వ్యవసాయ క్షేత్ర స్థాయి కార్యకర్తలకు శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. దానిలో భాగంగా ఈరోజు క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి పంటకు కావలసిన బీజామృతం, ద్రవ జీవామృతం, ఘనజీవామృతం ,విత్తన గులుకులు తయారు చేసే విధానమును, ఉపయోగాలను సిబ్బందికి గోవింద్ రెడ్డి గారు, రైతు సువ్వారు బాబురావు గారి పొలంలో వివరించడం జరిగినది. ఈ ప్రక్రియలో భాగంగా రైతు సాధికార సంస్థ రాష్ట్ర కార్యాలయం నుండి శ్రీరామ్ కుమార్ శ్రీకాకుళం జిల్లా శిక్షణా ఇంచార్జి పర్యవేక్షించారు. రసాయనిక వ్యవసాయ పద్ధతులను దూరం చేస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించే విధంగా ఈ ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల పని విధానము ను బలోపేతం చేయడానికి ఈ 5 రోజుల శిక్షణా తరగతులు ఎంతగానో ఉపకరిస్తాయి.ఈ శిక్షణా తరగతులు ఎచ్చెర్ల టీటీడీసీ లో ఇర్వహించడం జరుగుతుంది. శిక్షణ బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగానే 4 రోజులు తరగతి శిక్షణలు, ఒక రోజు ఫీల్డ్ శిక్షణలో భాగంగా వారితో ప్రత్యక్షంగా జీవామృతాలు, విత్తన గుళికలు, కషాయలు తయారీ విధానంను మరియు క్షేత్ర ప్రదర్శనలు ద్వారా వారికి శిక్షణలు ఇవ్వడం జరుగుతుంది. కీటకాలు/పురుగులు యాజమాన్య పద్ధతులు శిక్షణా తరగతుల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నేర్పించడం జరుగుతుంది. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు అందరూ ఎంతో ఉత్సాహంగా అక్కడ నేర్పిస్తున్న ప్రతి అంశాన్ని ఎంతో ఆసక్తిగా నేర్చుకుంటున్నారు అని తెలియచేశారు. అందుకున్న ప్రతి శిక్షణా అంశాన్ని మహిళా సంఘాల మీటింగుల ద్వారా రైతులకు చేరే విధంగా ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల ప్రణాళికలు ఉండాలి అని తెలియచేశారు. ఈ ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలను సాధించేందుకు శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా ఈ శిక్షణా ఫలాలను రైతులకు అందించాలి అని తెలియచేశారు.

# భయం గుప్పెట్లో మండల వాసులు

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆటవిశాఖ అధికారులు సూచన- ఏడాదికోసారి తప్పని తిప్పలు



కోటబొమ్మాళి, నవంబరు 29, మేజర్‌న్యూస్

గురువారం సంతబొమ్మాళి మండలంలో అనుమానాస్పదంగా ఆవు మృతి చెందడంతో ఆందోళన చెందిన సంతబొమ్మాళి వాసులు, పులి దాడితో ఆవు మృతి చెందిందని నిర్ధారించిన తరుణంలో శుక్రవారం రాత్రి 1:00 సమయంలో పొడుగు పాడు సమీపంలో పులి సంచరించిందని తెలుసుకున్న అటవిశాఖ అధికారులు, కోటబొమ్మాళి మండలంలో కూడా ప్రవేశించిందని ఆటవిశాఖ అధికారి జి.జగదీశ్వరరావు నిర్ధారించారు. యేడాదికోసారి పులి టెక్కలి, మెలియాపుట్టి, సంతబొమ్మాళి మండలాల్లో పర్యటటించటం పరిపాటిగా మారడంతో నియోజకవర్గ ప్రజలు భయం గుప్పెట్లో బ్రతుకుతున్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం తెల్లవారు జామున కోటబొమ్మాళి మండలం పొడుగుపాటు సమీపంలో జాతీయ రహదారి దాటుతుండగా 108 వాహనం సంతబొమ్మాళి మండలం నుంచి ఒక రోగిని శ్రీకాకుళం అసుపత్రికి తరలించి తిరిగి వస్తున్న సమయంలో వాహనానికి ఎదురుగా రోడ్డు దాటడం గమనించిన 108 సిబ్బంది పులిని గుర్తించి భయభ్రాంతుల్లో 108 వాహన సైరన్ మ్రోగించటంతో పులి వేగంగా పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకుపోయిందని అయితే అంతలోనే 108 వాహన డ్రైవర్ ఉప్పాడ అప్పలనాయుడు అ పరిసర ప్రాంతాల్లోని మిత్రులకు అప్రమత్తం చేస్తూ అటవిశాఖ అధికారులకు సమాచారం ఇవ్వటంతో శుక్రవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని పులి కాలిముద్రలను పరిశీలించారు. అయితే యేడాది వచ్చిన పులి కాలి ముద్రలను, ఈ పులి కాలిముద్రలను కొలతలు వేసి పరిశీలించగా అదే పులి ఇప్పుడు కూడా మళ్లి ఈ ప్రాంతానికి వచ్చినల్లు నిర్ధారించుకున్నామని ఎఫ్ఆర్‌వో జగదీశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వోలు క్రిష్ణారావు, నరేంద్ర, పినకాన జాన్సి, జనప్రియ, రజింత్‌కుమార్, ఏబీవో కుమార్, ఏబివో జీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఆరుగురు నుంచి 9 వేలు నగదు స్వాధీనం

## - ఎస్ ఐ రమేష్

బొబ్బిలి, నవంబర్ 29, మేజర్‌న్యూస్

బొబ్బిలి ఉద్యానవన క్షేత్రం పాత భవనంలో శుక్రవారం పేకాట ఆడుతుండగా ఆరుగురు పట్టుబడ్డారని ఎస్ఐ రమేష్ తెలిపారు. వారినుంచి రూ. 9,090స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమఆస్తుల కేసులో గొండు మురళికి రిమాండ్..

నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్



మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పీఏ గా పని చేసిన గోండు మురళికి రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అక్రమ ఆస్తుల కేసులో భాగంగా గురువారం నిర్వహించిన ఏసీబీ దాడుల్లో ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై గోండు మురళిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయనను అరెస్టు చేసి విశాఖపట్నం ఏసీబీ కోర్టుకు తరలించారు. కేసు పూర్వాపరాలు గుర్తించిన న్యాయస్థానం ఆయనకు వచ్చే నెల 12వ తేదీ వరకు రిమాండ్ ఇస్తూ తీర్పు ప్రకటించారు. ఈ మేరకు విశాఖ జైలుకు తరలించారు.

# 'ప్రసాద్' పథకంలో అరసవల్లిని ఎంపిక చేయాలి

## – కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కోరిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు- రూ.100 కోట్లతో సూర్య దేవాలయం సమగ్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి- తద్వారా పర్యాటక, జిల్లా అభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ప్రతిపాదనలు అందజేత



శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

జిల్లాలోని ప్రముఖ సూర్య దేవాలయం అరసవల్లిని మాస్టర్ ప్లాన్ అమలుతో సమగ్రంగా అభివృద్ధి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ కోరారు. ఏటా ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది భక్తులు స్వామివారి దర్శనాలకు వస్తుంటారని, దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకం తీర్థయాత్ర పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక విస్తరణ పథకం (ప్రసాద్) లో ఎంపిక చేయడంతో పాటు రూ.100 కోట్లతో అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని విన్నవించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను ఆయన టీడీపీ కి చెందిన ఎంపీలు ఎం.శ్రీభరత్ (విశాఖపట్నం), హరీష్ బాలయోగి (అమలాపురం), నాగరాజు (కర్నూల్), దగ్గుమాల ప్రసాదరావ్ (చిత్తూరు) లతో కలిసి ఢిల్లీలో శుక్రవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా దేశంలోనే అతి పురాతన, ఏకైక సూర్య దేవాలయం అరసవల్లి ఆలయ చరిత్ర, విశిష్టత, వాస్తు నైపుణ్యం, అభివృద్ధి ఆవశ్యకతను పర్యాటక మంత్రికి వివరించారు. చారిత్రకంగా 7వ శతాబ్దంలో నిర్మితమైన ఈ ఆలయంలో.. ఉత్తరాయణం, దక్షిణాయన కాలాల్లో సూర్య కిరణాలు నేరుగా మూల విరాట్ ను తాకడం ఇక్కడి ప్రత్యేకతని తెలియజేశారు. అయితే.. లక్షలాదిగా తరలి వచ్చే భక్తుల అవసరాలకు తగినట్లు సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. దీనిని గుర్తించి, రూ.100 కోట్లతో సూర్య దేవాలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రూపొందిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్) ప్రతిపాదనలను ఆయనకు అందజేశారు. ప్రసాద్ పథకంలో ఎంపిక చేయడం ద్వారా అటు పర్యాటక అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధి, స్థానికులకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి కేటాయింపులపై కృతజ్ఞతలు.. మూలధన పెట్టుబడుల కోసం ప్రత్యేక సహాయం పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రూ.113.75 కోట్లు కేటాయించడంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అలాగే దేశంలో పర్యాటక అభివృద్ధికి రూ.2 వేల కోట్లు, పెన్నా నదిపై రూ.78 కోట్లతో గండికోట పర్యాటక ప్రాజెక్టు, గోదావరి నదీ తీరం సమగ్ర అభివృద్ధిని సూచించే అఖండ గోదావరి ప్రాజెక్టు (హేవ్లాక్ వంతెన, పుష్కర ఘాట్) కోసం రూ.94 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ముందుకు నడిపించడంతో పాటు ప్రజా సంక్షేమానికి అంకితభావంతో కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో శ్రీకాకుళం జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని స్పష్టం చేశారు.

# శంబరలో రోడ్ నిర్మాణం పేరుతో వ్యక్తిగత కక్షలు..?

## - స్థానిక నాయకులు జోక్యంతో రోడ్డు పనులకు ఆటంకాలు- నివాస గృహాలను తొలగించేందుకు తీవ్ర యత్నాలు- రోడ్డుకు ఇరువైపులా గృహ నిర్మాణాలు తొలగించాలని అల్టిమేట్..?- స్థానిక నాయకుల చర్యలకు ఆందోళన చెందుతున్న ప్రజలు- టిడిపి నాయకులు , వైసిపి నాయకులతో చేతుల కలిపిన వైనం



**మక్కువ, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం,శంబర గ్రామంలో రోడ్డు నిర్మాణం కోసం గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నిధులు మంజూరు చేశారు. మంజూరైన నిధులతో సదరు వెండరు ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు తమ పని తాను చేసుకు పోతున్నారు. ఇంతలో గ్రామ రాజకీయాలు , వ్యక్తిగత కక్షతో కొంతమంది రోడ్ నిర్మాణానికి మంజూరు చేసిన నిధులతో ఏకంగా రోడ్డు కిరువైపుల ఉన్న ఇళ్లను తొలగించాలన్న వ్యక్తిగత కక్షలకు , రాజకీయ కక్షులకు పోతున్నారు. దీంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేసినందుకు మంత్రి గుమ్మడి సంధ్యారాణికి గ్రామస్తులు ఎంతో అభినందిస్తున్నారు. ఇంతలో ఒక టిడిపి నాయకులు వైసీపీ నాయకులతో చేతులు కలిపి వ్యక్తిగత , రాజకీయ ఖర్చులతో రోడ్ నిర్మాణం పేరుతో తమకు గిట్టని వారి ఇళ్ల తొలగించాలన్న కక్షతో సర్వ విధాల శ్రమిస్తున్నారు. వీరి చర్యలు కారంగానే గడిచిన ఐదు రోజులగా ప్రారంభించిన పనులు నిలిచిపోయాయి. గురువారం నాడు ఇంజనీరింగ్ అధికారులు జోక్యంతో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. దీంతో జీర్ణించుకొని సదరు వ్యక్తులు తహశీల్దార్ తోనే అదిరించి , బెదిరించి ఇళ్లను , మరి కొన్ని నిర్మాణాలను తొలగించేందుకు మక్కువ తహశీల్దార్ ఆశ్రయించి నట్టు తెలిసింది. స్థానిక నాయకుల వ్యక్తిగత కక్షల కారణంగా మంత్రివర్యులు మంజూరు చేసిన అభివృద్ధి పనులకు అర్థం లేకుండా పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శంబర రోడ్డు పనులపై" మంత్రి "జోక్యం చేసుకోవాలి

## - స్థానిక నాయకులు చేష్టలతో ముందుకు సాగని పనులు- నివాస గృహాలు , నిర్మాణాలు తొలగించేందుకు విశ్వ ప్రయత్నాలు.?- ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో చేపడుతున్న పనులపై ఎందుకీ రగడ- స్థానిక నాయకుల చర్యలకు నివాస ప్రజలు ఆందోళన- రోడ్డు నిర్మాణం పేరుతో రాజకీయ , వ్యక్తిగత కక్షలు చూపిస్తున్న వైనం

**మక్కువ, నవంబర్ 29, మేజర్‌న్యూస్**



సాలూరు నియోజకవర్గ పరిధిలో గల శంబర గ్రామానికి గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంజూరు చేసిన నిధులపై స్థానిక నాయకులు రాజకీయ , వ్యక్తిగత కక్షలను పులుము తున్నారు. దీనిపై మంత్రి వర్యులు నివాస గృహాలకు ఏ విధమైన హాని జరగకుండా పనులు చేపట్టాలని శంబరలో జరిగిన బహిరంగ సభలో వెల్లడించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మంత్రివర్యులు ఆదేశాలను కూడా ఖతర్ చేయకుండా స్థానిక నాయకులు రాజకీయ వ్యక్తిగత కక్షలకు వెళ్తున్నారు. దీనిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి జోక్యం చేసుకొని ఉంటే ఇక్కడ నివాస ప్రజలకు తీవ్ర నష్టం జరిగే అవకాశాలు లేకపోలేదు. మంజూరైన నిధులతో సదరు వెండరు ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు తమ పని తాను చేసుకు పోతున్నప్పటికీ, కొంతమంది స్థానిక నాయకులు వారి పంతాన్ని నెగ్గించుకోవడానికి వారి వ్యక్తిగత కక్షలు తీర్చుకోడానికి నివాస గృహాలను సైతం తొలగించాలని హెచ్చరిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి మంత్రివర్యులు నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు ఎంతో ఆనంద వ్యక్తం చేశారు. కానీ కొంతమంది వ్యక్తులు జోక్యంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం నాడు ఇంజనీరింగ్ అధికారులు జోక్యంతో ప్రారంభమైన రోడ్డు పనులకు శుక్రవారం మరల ఆటంకం కలిగించారు. తమ పంతం నెగ్గించుకోవడానికి మక్కువ తహశీల్దార్ తో అక్కడ ప్రజలను భయపెట్టేందుకు ప్రయత్నించారు. చివరికి శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించి తమ పంతం నెగ్గించుకోవడానికి సతవిధాల ప్రయత్నిస్తున్నట్టు బోగట్టా..! మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి మంజూరు చేసిన ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో చేపడుతున్న రోడ్డు పనులపై స్థానిక నాయకులు ఎందుకు రగడ సృష్టిస్తున్నారోనని పలువురు పెదవి విమర్శిస్తున్నారు . దీనిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి జోక్యం చేసుకోని నివాస గృహస్థులకు ఎవరికి నష్టం కలిగించకుండా పనులు జరిపించేందుకు ఆదేశాలు జారీ చేయాలని ప్రధాన వీధి ప్రజలు కోరుతున్నారు.



# దివ్యాంగులు, వయోవృద్ధులకిచ్చిన సహాయ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

## - కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

**గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్**



దివ్యాంగులు, వయోవృద్ధులకు అందించిన సహాయ ఉపకారణాలను సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. శుక్రవారం కురుపాం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీమ్ కో సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధులు సహాయ ఉపకరణముల కొరకు గుర్తింపు శిబిరంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజవర్గంలోని ఐదు మండలాల నుండి వచ్చిన దివ్యాంగులు మరియు వయోవృద్ధులు అర్హత కలిగిన వారందరికీ సహాయ ఉపకరణాలను అందించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా శారీరక వైకల్యం గల వారికి, అంధులు (దృష్టిలోపం ఉన్నవారికి), బధిరులు (మూగ/చెవుడు) వారికి ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరి, మండల కన్వీనర్ కొండయ్య, తెదేపా నాయకులు కోలా రంజిత్ కుమార్, చిరంజీవి, సంస్థ ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, దివ్యాంగులు మరియు వయోవృద్ధులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

## - గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కార్యదర్శి రంజిత్ కుమార్

**గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు చేస్తున్నన్యాయమైన సమ్మెను, పోరాటాన్ని నిరుగార్చే విధంగా గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులను, గిరిజన గురుకుల పాఠశాలకు డెప్యూటేషన్ వేస్తూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు తక్షణమే వెనక్కి తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అయన విలేకరులతో మాట్లాడుతూ, పది రోజులుగా శాంతి యుతంగా పోరాడుతున్న ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలు పరిస్కారం చేయకుండా వారిని భయపెట్టి మరింత ఆందోళనకు గురించేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకుంటామని, మేలు చేస్తామని హామీలు, వాగ్దానాలు ఇచ్చి ఇప్పుడేమో వారి ఉద్యోగాలకు ఎసరు పెట్టే చర్యలు ఏమిటని అగ్రహం వ్యక్తం చేసారు. తక్షణమే ఇచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకుని వారి సమస్యలు పరిస్కారం చేయాలని, లేదంటే అన్ని గిరిజన, ప్రజా సంఘాలను కలుపుకుని గిరిజన శాఖ మంత్రి ఇంటి ఎదుట ఆందోళన చేస్తామని అన్నారు.



# పాము కాటుకు వ్యక్తి మృతి

## -కుద్దిరాం గ్రామంలో విషాదఛాయలు

**ఆమదాలవలస, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 21వ వార్డు కుద్దిరాం గ్రామానికి చెందిన బండి అనంతరావు (50) పాము కాటుకు గురై శుక్రవారం మృతి చెందాడు.గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు.. అనంతరావు తన స్వగ్రామంలో తన సొంత పంట పొలంలో కోత మిషన్ తో గురువారం వరి చేను కోస్తున్నారు. అదే సమయంలో పాము కాటు వేయడంతో మృతి చెందాడు. మృతుడు స్వామి మాలాధారనలో ఉన్నందున సమీప రావికంటి పేట గ్రామంలో సన్నిధానం ఉండడంతో గురువారం వరి చేను కోసుకొని సన్నిధానం కి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు అనుకున్నారు. శుక్రవారం ఉదయం కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో పొలం కి వెళ్లే చూసేసరికి అనంతరావు మృతి చెంది కనిపించాడు. మృతుని కాలికి పాము కాటు వేసినట్లు గుర్తించి పాము కాటుకి గురై మృతి చెందినట్లు భావించారు.మృతినికి భార్య అన్నపూర్ణతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అనంతరావు మృతి చెందడంతో కుద్దిరాం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో మృతి దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

కురుపాం మండలం, కురుపాం-1 లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ & కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులందరూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తనాలు, టార్పాలిన్స్ పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఎల్విన్ పేట చెక్పోస్ట్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసిన పోలీసులు

**గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్**



గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట గ్రామాలలోకి ఎటువంటి నిషిద్ధ వాహనాల రాకపోకలను పరిశీలించేందుకు గుణుపూర్ జంక్షన్ లో ఉన్న చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలను ఎల్విన్పేట పోలీసులు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ, గ్రామంలోకి ఎటువంటి నిషిద్ధ వాహనాలు గాని, వ్యక్తులు గాని చొరబడకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు జంక్షన్లో ఏర్పాటు చేసామని ఆయన అన్నారు. అలాగే ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలో జరగకుండా ఉండేందుకు ఇటువంటి సీసీ కెమెరాలు తమ డిపార్ట్మెంట్ కు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే గ్రామంలో కూడా వ్యాపారులు తమ షాపుల ముందు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గతంలోనే సూచించామని, ప్రతి ఒక్కరు తమ షాపుల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

# నేడు పురపాలక సంఘం కౌన్సిల్ సాదారణ సమావేశం

**బొబ్బిలి, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

బొబ్బిలి మున్సిపల్ పురపాలక సంఘం సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు అంతా తప్పక హాజరు కావాలని కోరారు.

# తుఫానుపై అప్రమత్తంగా ఉండండి

**సారవకోట, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని నష్టపోకుండా గురువారం శుక్రవారంమండలంలో కిడిమి జమ చక్రము పద్మాపురం పలు గ్రామాలరైతుల వద్దకు వెళ్లి పొలాల్లో ఉండేవరికుప్పలు కల్లాల్లో నిల్వ ఉండేధాన్యం బస్తాలు పట్లతగు జాగ్రత్తలు పై సూచనలు సలహాలు ఇచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శ



**మెలియాపుట్టి, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

మెలియాపుట్టి ఎంపిటీసీ ప్రతినిధి పోలాకి జయముని రావు అల్లుడు వైసీపీ నాయకులు సలాన సాయి ఇటీవల కాలంలో అనారోగ్య రీత్యా కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం వైసిపి నాయకులతో కలసి వసుంధరలో వారి స్వగృహం నందు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమెతో పాటు వైసిపి నాయకులు ఉర్లాన బాలరాజు మాష్టారు, వసుంధర ఎంపిటీసీ జనార్ధన (చిట్టి), కనకరత్నం, భాస్కర్ దాస్, రట్టిని సమాల్ బాబు, తదితరులు ఉన్నారు.

# విభిన్న సామర్ధ్యం గల పిల్లలకు వైద్య పరీక్షలు



**టెక్కలి, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి ఆదేశాలమేరకు టెక్కలి ఫుల్ అడిషనల్ చార్జి సీనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్, మండల న్యాయ సేవాధికార సంస్థ వారైన జె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టెక్కలి పట్టణంలోని భవిత విద్యా కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. సదరు విద్యా కేంద్రంలోని విభిన్న సామర్ధ్యం గల పిల్లలకు సంబంధిత వైద్యులు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టెక్కలి జిల్లా ఆసుపత్రి వైద్యులు కె. సత్యసాయి, ఎం.వాసుకిరణ్, డి. ఇంద్రజ, భవిత విద్యాకేంద్రం అధ్యాపకుడైన మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

## - బొబ్బిలి సిహెచ్ సిలో చికిత్స

**రామభద్రపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్**



గ్లోబల్ స్కూల్ వద్ద రహదారి ప్రమాదం శుక్రవారం జరిగింది. భార్య భర్తలు స్కూటర్ మీద వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో భార్య భర్తలు గుణుపూరు సూర్యనారాయణ, గౌరి లు గాయపడ్డారు. వీరు ప్రధమ చికిత్స నిమిత్తం బొబ్బిలి సిహెచ్ సి కి తరలించారు.

# విద్యార్థులకు దోమ తెరల వితరణ



**గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లె నిద్రలో భాగంగా గురువారం గుమ్మలక్ష్మీపురం మండలం, రాయగడ జమ్ము పంచాయితీ, గొరడ కుగ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య పరిశీలించారు. భోజనం ఎలా ఉంది? ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెబుతున్నారా లేదాని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ విద్యార్థులు దోమలతో ఇబ్బంది పడటం గమనించారు. వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రం నుండి ఇరవై దోమ తెరలను తెప్పించి విద్యార్థులకు ఇచ్చారు. బాగా చదువుకోవాలని, చదువే భవిష్యత్ ను నిర్దేశిస్తుందని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాద్యాలు రవి కుమార్, సర్పంచ్ పి.అమల, ఉపాధ్యాయులు, విఆర్ఓ పి.జయరాం, విఎఫ్ఏ వెంగళ రాయుడు, జి.వాసుదేవ నాయుడు, డిజిటల్ అసిస్టెంట్ పి.రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎ. వేణు, పశు సంవర్ధక సహాయకులు ఎల్.ధర్మరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి.పకీరు, అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.శ్రావణి, మహిళా పోలీస్ కే.శారదా,ఎఎన్ఎం జి. పుష్పవతి, సర్వే అసిస్టెంట్ యం. స్వాతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలి

## - ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**సీతంపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

సీతంపేటలో జరుగుతున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనులను పరిశీలించారు. పివో మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకూడదని అన్నారు.అదే విధంగా పనులు త్వరితగతన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీరోజు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం సీతంపేట ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటి అంతస్తు, రెండో అంతస్తులో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కుల ధ్రువ పత్రాలపై సమావేశం



**గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

కురుపాం మండలం, మొండెంఖల్ గ్రామములో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటి పార్వతీపురం జిల్లా కమిటి సమక్షంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు.గత సమావేశంలో అజెండా అంశాలపై చర్చించిన అనంతరం నకిలీ ఎస్టీ కుల ద్రవీకరణ పత్రాలు గురించి అవగాహన చేయడమైనది. ఇందులో భాగంగా స్థానికంగా నకిలీ ఎస్టి ధ్రువ పత్రాలతో ఉద్యోగం చేసి పదవి విరమణ చేసిన గేదెల మార్కండేయ కుటుంబ సభ్యులు వారు పొందిన నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు పై చర్చించి ఏజేఏసి ద్వారా తీర్మానం చేసి,స్థానిక మండల తాహసిల్దార్ కి సమర్పించామని ఆ సంఘం నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఏజె ఏసి గౌరవ చైర్మన్ నిమ్మక జయరాజు, సంఘం చైర్మన్ కొండ గౌరి ధర్మా రావు, పి ఆర్ ఓ ఆరిక నీల కంఠం, తాడంగి సత్యనారాయణ , ఎడ్ల సూర్య నా రాయన, గేదెల భగవన్, వైస్ చైర్మన్ లు రొబ్బ లోవరాజు, (టిఆర్ ఎఫ్), వైస్ చైర్మన్ ఇంటి కుప్పల రామకృష్ణ(టి ఆర్ ఎఫ్), దుక్కా సీతారాం , ఆరిక చంద్రశేఖర్, (ఆదివాసి అభ్యూద సంఘం) ఉర్లక మల్లయ్య వైస్ చైర్మన్, నిమ్మక అన్నారావు,వాసు,శివుడు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 11 చెరువులకు గిరిజనులకు చేపపిల్లలు పంపిణీ





**సీతంపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

సీతంపేట మండలంలోని కీసరజోడు, దిబ్బగూడ, బొక్కిడిగూడ, నడిమిగూడ, తాబేలువలస గ్రామాల్లో 11 చెరువులకు గాను 41,900 చేపపిల్లలను ఐటిడిఏ నిధులతో శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది.సీతంపేట, ఐటిడిఏ ద్వారా 100 శాతం సబ్సిడీ తో ఈ చేప పిల్లలను పంపిణీ చేసినట్టు గ్రామ ఫిషరీ అసిస్టెంట్ లు నిమ్మక విజేత, ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసరజోడు సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతులకు భూసార పరీక్ష పత్రాలు అందజేత

**నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్**

నరసన్నపేట మండలంలోని మడపాం రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందజేసిన మండల వ్యవసాయ అధికారి కె. సునీత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్ష పత్రాలు ద్వారా భూమిలోని ఖనిజ,లవణాల సారాన్ని, భూమి సారాన్ని రైతులు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని, భూమి సారాన్ని బట్టి ఏ పంట వేయాలి? ఎంత మేర ఎరువులు వినియోగించాలిఅనే అంశాలు ఈ పత్రంలో నమోదు చేయబడి ఉంటాయని రైతులందరికీ ఇది చాలా ఉపయోగకరమైనదని మండలంలోని రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.



# కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

## - ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం- ఆర్టీసీ కాలనీలో రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఏ కాలనీ ఏడవ లైను ఆర్టీసీ కాలనీలో రోడ్డు పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం కార్పొరేషన్ ను అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని డివిజన్లోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన వివరించారు. ఆయా డివిజన్లో సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఆయా డివిజన్ లలో పర్యటించి క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని వివరించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు జరగకపోవడంతో ప్రజల నుండి వినతలు ఎక్కువగా అందుతున్నాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, అభివృద్ధి కూడా అంతే ప్రాదేంత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న తుఫాన్

## - మండలంలో పలు చోట్ల వర్షం - పనలపై ఉన్న వరి చేను

ఆమదాలవలస రూరల్, నవంబర్ 29, మేజర్‌న్యూస్



ఆమదాలవలస మండలంలో శుక్రవారం తుఫాన్ ప్రభావం వలన ఆకస్మాత్తుగా మబ్బులు వచ్చి కొన్ని గ్రామాల్లో వర్షాలు పడ్డాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వలన అన్నదాతలు కలవరపడుతున్నారు. వర్షాలు అధికంగా కురిస్తే చేతికి అంది వచ్చే పంట నీటపాలవుతుందని ఆందోళన చెందుతున్నారు. చాలా గ్రామాల్లో కోతలు కోసి పంట పనలపై ఉండగా, మరికొన్ని గ్రామాల్లో వరి కుప్పలు పెట్టి ఉండటంతో ఏం చేయాలో తెలియక కంగారు పడుతున్నారు. ఆమదాలవలస మండలంలో సుమారు 6400 హెక్టార్లల్లో వరి పంట సాగు జరుగుతుంది. ఎకరానికి ఈ ఏడాది 30 నుంచి 35 బస్తాలు వరకు వస్తాయని అంచనాల్లో ఉన్నారు. తుఫాన్ ప్రభావం వలన రెండు రోజుల నుంచి ఆకాశంలో ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడంతో వలన రైతులు భయాందోళనకు గురవుతున్నారు. పంటపొలాల్లో వరి కోతలు జరుగుతున్నాయి ఇటువంటి సమయంలో వర్షాలు కురిస్తే పంట నాశనం అవుతుందని అంటున్నారు. పంట పొలాల పనుల్లో రైతులు పూర్తిగా నిమగ్నం కావడంతో పాటు చాలా గ్రామాల్లో వరి కోతలు చేయడం వలన వరి పనలు పంటపొలాల్లోనే ఉన్నాయి. వర్షాలు అధికంగా కురిస్తే తిండి గింజలు దక్కవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆఖరి దశలో పంట చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యం మరోసారి వస్తే రైతులు నష్టం ఎవరూ పూడ్చలేరు.

# శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డుకు బిల్లులు మంజూరు

## – సీఎం చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస, నవంబర్ 29, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వరకు నిర్మిస్తున్న సీఎస్పీ రోడ్డుకు రూ.9.88 కోట్లు పెండింగ్ బిల్లులు మంజూరైనట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులు మంజూరు వలన రోడ్డు పనులు మరింత వేగవంతం చేసేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ నిధులు మంజూరుకు కృషి చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు, రోడ్లు, భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ఆశలు, ఆశయాలుకు అనుగుణంగా పాలన అందించే ప్రజాప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఒక్క రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ ఒకటి ఆదివారం అయినందున ఒకరోజు ముందుగానే నవంబర్ 30న ఉదయం 5 గంటల నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, పార్టీ ముఖ్య నాయకులు గ్రూపులుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి ఫించన్ పంపిణీ చేసి లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించాలని సూచించారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వ పథకాలకు ముఖ్యమైనది తెలుపు రేషన్ కార్డు అయినందున కార్డు లేని వారి కోసం ప్రభుత్వం డిసెంబర్ 2 నుంచి 28 వరకు కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. రాబోయే సంక్రాంతికి వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రతీ ఒక్క కుటుంబానికి రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని, దీనిని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు.

# సర్వజన ఆస్పత్రిని అభివృద్ధి పథంలో నడిపిస్తా..

## - రోగులకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం, సౌకర్యాలు అందేలా కృషి చేస్తా
## - రిమ్స్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, రోగులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని బలగలో ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రిమ్స్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే శంకర్ శుక్రవారం నిర్వహించారు. రోగులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరుస్తామని, అదనపు సౌకర్యాలు కల్పిస్తాం' అని ప్రకటించారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉందని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే మంత్రి అచ్చం నాయుడుతో చర్చించి సమస్య పరిష్కరిస్తానన్నారు. సిటీ స్కాన్, ఎక్షల నిమిషంలో తరచూ మొరాయిస్తున్నాయని ఎమ్మెల్యేకు సిబ్బంది తెలపడంతో వాటిని పరిశీలించి తనకు వివరాలు అందిస్తే కొత్త పరికరాల ఏర్పాటుకు చర్యలు చేపడతానన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, నర్సులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలతో మర్యాదగా నడుచుకోవాలని వారిలో సంబంధిత వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలోనే ఆసుపత్రిలో మంత్రితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ఆస్పత్రి అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 20 వినతలు

## - ప్రజా ఫిర్యాదులును పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలి- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం (కాశీబుగ్గ), నవంబర్ 29, మేజర్‌న్యూస్

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం లో వచ్చే ప్రజా ఫిర్యాదులు ను పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన (మీకోసం) ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి 20 వినతలు స్వీకరించడం జరిగింది.ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజలు కొరకు శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సివిల్, కుటుంబ కలహాలు, ఆస్తి , కొట్లాట,మిస్సింగ్, ఇతరత్రా అంశాలపై మెత్తానికి (మీ కోసం) ద్వారా 20 ఫిర్యాదులు అందాయి. ఆయా పిర్యాదులు పై తీసుకున్న చర్యలు ను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

# మండల కేంద్రానికి చేరుకున్న హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్



నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయానికి 5,139 హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ చేరుకున్నాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర సర్వ శిక్ష ఈ కార్డులను అందజేసింది. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ కార్డులను అందజేయడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు తెలియజేశారు. విద్యార్థి యొక్క ప్రోగ్రెస్ పాఠశాల రికార్డులను అనుసరించి దీని యందు నమోదు చేయడం జరుగుతుందని విద్యార్థుల ప్రగతి తల్లిదండ్రులకు దీని ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఎంఈఓ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కార్యాలయ అకౌంటెంట్ సత్యం, సిఆర్ఎంటి పెద్దవాడు పాల్గొన్నారు.

# "కొరికానను" అభినందించిన జనసేన నేతలు



కొత్తూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్

కొత్తూరు సందర్శించిన శ్రీకాకుళం అర్బన్ డవలప్మెంట్ (సుడా) చైర్మన్ కోరికాన రవికుమార్‌ను మండల జనసేన పార్టీ కన్వీనర్ దొంపాక జయరాజ్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు,నేతలు అభినందించారు.సుడా చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన తర్వాత మొట్ట మొదటి సారిగా వచ్చిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికారు. రవికుమార్‌ను దుస్సాలువతో కప్పి సన్మానించారు ఆయన్ని మండల జనసేన నేతలు అభినందిస్తూ పేద ప్రజలు అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. మండల పార్టీ నేతలు కలసిన సందర్భంగా పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.మండల కన్వీనర్ దొంపాక జయరాజ్, అదపాక అశోక్, సిహెచ్ సింహాచలం, ఇప్పి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# గుంతల రహిత రోడ్ల నిర్మాణమే లక్ష్యం

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్- బలగ ప్రాంతంలో రోడ్లకు ఏర్పడిన గుంతలను పూడ్చివేత

శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్



గుంతల రైతే రోడ్ల నిర్మాణమే లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని బలగ రోడ్‌లో ఉన్న నాలుగు డివిజన్ల పరిధిలో రోడ్లపై పడిన గుంతలను ఎమ్మెల్యే గొండు శంకర్ శుక్రవారం గుంతలకు మరమ్మత్తు లను చేయించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రోడ్లపై ఉన్న గుంతల కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. మౌలిక సదుపా యాల కల్పనలో భాగంగా రోడ్లు, కాలువలకు మరమ్మతులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రాధాన్యత క్రమంలో నగరవ వ్యాప్తంగా అన్ని రోడ్లను నిర్మాణం చేపడతామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజల సమస్యలను పూరి స్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. నాలుగు వార్డుల ఇన్చార్జులు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 8642 పింఛన్లు పంపిణీకి సిద్ధం

మెలియాపుట్టి, నవంబర్ 29, మేజర్‌న్యూస్



మండలంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు. ఎంపీడీవో పీ. నరసింహ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. మండలంలో 21 గ్రామ సచివాలయాలలో 8642 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించి ప్రభుత్వం మూడు కోట్ల 54 లక్షల 40 వేల రూపాయలు మంజూరు చేశారన్నారు. శనివారం ఉదయం నుంచే పింఛన్లు సచివాలయ ఉద్యోగస్తులక,పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటి వద్దకే సొమ్ములు అందించడం జరుగుతుంది అన్నారు. మొదటి రోజే పింఛన్లు పంపిణీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ తెలిపారు.

# పేకాట శిబిరంపై దాడి, ఆరుగురు అరెస్ట్



నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం దేవాది గ్రామం వద్దా వల్లభ రాయునిపేట చెరువు గట్టుపై పేకాటశిభిరం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న 85,100/- రూపాయలు రెండు కార్లు, ఐదు మోటర్ సైకిల్, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు నమోదు చేశారు. నరసన్నపేట పరిసర ప్రాంతాలలో జూధ గృహముల నిర్వహణ, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన తమకు సమాచారం అందిస్తే చర్యలు చేపడతామని,సీఐ జె. శ్రీనివాసరావు ఈ సందర్భంగాఅన్నారు. నరసన్నపేట పట్టణంలో కొన్ని ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీసులు దాడులు చేసి వాటిని నిరోధించాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి

## - స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి బి కృష్ణమూర్తి



నరసన్నపేట, నవంబర్ 29, మేజర్‌న్యూస్

ప్రజలు పై భారాలు మోపే విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. కృష్ణమూర్తి, సిపిఐ (యం.ఎల్)జిల్లా కార్యదర్శి తాండ్ర.అరుణ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కాల.గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. "ప్రజలపై విద్యుత్ భారాలు వేయొద్దనే" అంశం పై శ్రీకాకుళం ఎన్.జి.వో హెూమ్ లో రౌండ్ టేబుల్ సమావేశం వామపక్షాలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ రైతులు,కార్మికులు, ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసారు. విద్యుత్ స్మార్ట్ మీటర్స్ కు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు ముందుగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని,నివాస గృహాలకు మీటర్లు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు.వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారని, వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయని ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. అదానీ, షిర్డీ సాయి సంస్థలతో కుమ్మక్కయ్యి, వేలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని నాడు ఆరోపించారు. నేడు టీడీపీ కూటమి ప్రభుత్వం మాట తప్పి మీటర్ల ఒప్పందాలను కొనసాగిస్తూ ప్రతి కనెక్షన్ కు స్మార్ట్ మీటర్ పెట్టడం నమ్మకద్రోహమేనని విమర్శించారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ పెట్టి ముందుగానే ప్రజలు డబ్బులు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని,బ్యాలెన్స్ పూర్తి కాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని,పేదలకు అంధకారమే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు ప్రతి మీటర్ కు అయ్యే వ్యయం 96 నెలల పాటు వాయిదాల పద్ధతిలో వేలాది రూపాయలు వినియోగదారుల నుండే వసూలు చేస్తారని,మరోవైపు విద్యుత్ అధికంగా వినియోగించే రాత్రి వేళల్లో అధిక రేట్లు వసూలు చేయటం నడ్డి విరిచే భారం కాదా అని ప్రశ్నించారు.వ్యవసాయ ఉచిత విద్యుత్తుకు ఎసరపెట్టేందుకే పంపు సెట్లకు మీటర్లు బిగిస్తున్నారని ఏ భారం ఉండదని పైకి చెప్తున్నా ప్రయివేటు విద్యుత్ ఉత్పత్తిదారులకు దోచిపెడుతూ, ప్రజలపై భారాలు వేసేందుకు, ఉచిత విద్యుత్‌ను దశలవారీగా తొలగించడానికి ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాడు వైసిపి, నేడు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఈ మీటర్లను కొనసాగించడం గర్హనీయం అన్నారు.ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ట్రూ అప్ చార్జీల భారం వేస్తున్నారని మరోవైపు స్మార్ట్ మీటర్లు బిగిస్తూ ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను వంచించటం తగదని అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీల అంశంపై వైసిపి దారిలోనే తెలుగుదేశం ప్రభుత్వం ప్రయాణిస్తున్నదని ఈ అంశాలపై ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి స్మార్ట్ మీటర్లు ఆపాలని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం నాయకులు కె.నాగ మణి,పి.తేజేశ్వరరావు, కె. సూరయ్య, యం. గోపి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత గుండెల్లో పెంగల్ తుఫాను అలజడి ...

జలుమూరు, నవంబర్ 29, మేజర్‌న్యూస్



తుఫాను ప్రభావము కారణముగా గురువారం రాత్రి నుండి ఆకాశం మేఘావృతమై ఉండి ఈదురు గాలులువీస్తుండడం తో అన్నదాతల గుండెల్లో ఫెంగల్ తుఫాను అలజడి సృష్టిస్తుంది. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను ఏర్పడింది. ఈ తుఫానుకు ఫెంగల్ అనే నామకరణం పెట్టారు.జిల్లాలో వర్షాలు అక్కడక్కడ కురుస్తున్నాయి. శనివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. పంట చేతికందే సమయములో ఎప్పుడు ఎలా ఉంటుందో ననే ఆలోచనలో రైతులు పడ్డారు. ఇప్పటికే జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల ఓరి వసలను పొలాల గట్లపై పెట్టుకోగా, మరి కొన్ని చోట్ల కోసిన వసలను పొలాల్లోనే వదిలేశారు. ఇంకొన్ని చోట్ల బస్తాలతో ధాన్యము తడుస్తున్నాయి. ఇటువంటి సమయాలలో వర్షాలు కురిస్తే తమకు నష్టము వాటిల్లుతుందని రైతులంతా ఆందోళన చెందుతున్నారు.

# నిరుద్యోగ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## – జాబ్‌మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ – స్కిల్ డెవలప్మెంట్‌తో యువతకు భరోసా – నియోజకవర్గంలో త్వరలోనే ఫ్యాక్టరీల ఏర్పాటుకు కృషి – యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం



ఆమదాలవలస రూరల్, నవంబర్ 29, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం దన్నానపేట గ్రామం సమీపంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా మెగా జాబ్‌మేళాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ప్రముఖ ఐదు కంపెనీల ద్వారా యువతీ, యువకులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరెన్ని కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్యాక్టరీలను నెలకొల్పేందుకు యాజమాన్యాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ప్యాక్టరీ పెట్టాలంటే అనువైన స్థలంతో పాటు నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉండాలని తెలిపారు. నియోజకవర్గంలో 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడానికి తగు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్యాక్టరీలను ఏర్పాటు చేసేందుకు గ్రామాల ప్రజలు కూడా సహకరించాలని, అందరి ఆమోదంతో ప్యాక్టరీలను ఏర్పాటు చేస్తే నిరుద్యోగాన్ని నిర్మూలించవచ్చునని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీల ప్రకారం ప్రతీ కుటుంబానికి జాబ్‌ను అందిస్తుందని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువకులకు ఉద్యోగ కాశాలు కల్పిస్తునందున అర్హత గల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధించగలరని అందుకు విద్యార్థులు కూడా తగిన దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి ఎక్కువ సంఖ్యలో ప్యాక్టరీలు తీసుకువచ్చి స్థానికులకు ఉద్యోగకకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. యువతకు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు, ఉపాధి కల్పించేందుకు నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటీఐ, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్లె సూర్యం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ గోపి, స్కిల్ డెవలప్‌మెంట్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్ధ రాత్రి వేళలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

## - రాత్రీ గస్తీ విధులు పకడ్బందీగా నిర్వర్తించాలి- అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని,వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించాలి- పట్టణంలో రాత్రి గస్తీ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం, నవంబర్ 29, మేజర్‌న్యూస్

రాత్రి గస్తీ విధులు పకడ్బందీగా నిర్వర్తించి అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని,వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సూచించారు. గురువారం అర్ధరాత్రి శ్రీకాకుళం టూ టౌన్ పరిధిలో రిమ్స్ హాస్పిటల్ పోలీసు ఔట్ పోస్ట్,పాలకొండ రోడ్డు కృష్ణా పార్క్ వద్ద రాత్రి గస్తీ విధులు నిర్వర్తిస్తున్న గస్తీ నిర్వహణను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి నైట్ బీట్ నిర్వహణపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎస్పీ రాత్రి గస్తీ విధుల్లో భాగంగా పోలీసు సిబ్బంది నేర నియంత్రణ కొరకు నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ, అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ ఉండాలన్నారు. ఏటీఎంలు,బ్యాంక్ లను తరువుగా తనిఖీ చేస్తూ సెక్యూరిటీ గార్డు ని అప్రమత్తం చేస్తూ ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారు ఎక్కువగా లాడ్జిలో ఉండే అవకాశం ఉన్నందున తనిఖీ చేయాలని,బస్ స్టాండ్ ల వద్ద అపరిచిత వ్యక్తుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పాత నేరస్తులు కదలికలపై నిఘా వుంచి, పాయింట్ బుక్కులను క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని ఎస్పీ గస్తీ తిరిగే నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.రిమ్స్ హాస్పిటల్ పోలీసు ఔట్ పోస్ట్ తనిఖీలి. రిమ్స్ హాస్పిటల్ లో ఉన్న పోలీసు ఔట్ పోస్ట్ ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ తనిఖీ చేసి సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులు, సిబ్బంది వివరాలు ఆరా తీసి నిత్యం అందుబాటులో ఉండి గాయపడిన, ప్రమాద బాధితులకు అండగా ఉండాలని అన్నారు.